
నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 14, జూన్ 2025 16 పేజీలు





# రైతు నేస్తం కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

భువనగిరి రూరల్ జోన్ 13 ప్రభాతవార్త :

ఈ నెల 16న వ్యవసాయ విశ్వ విద్యాలయంలో జరగనున్న రైతునేస్తం

2వ పేజీలో..



# ఆర్థికంగా బలోపేతంపై.. ఫోకస్

- పట్టణాల సుందరీకరణలో మహిళల భాగస్వామ్యం
- ఉమెన్ ఫర్ ట్రీస్ పథకం అమలు
- మున్సిపాలిటీలలో మహిళా గ్రూపుల ఎంపిక
- మహిళలకు కలగనున్న ఉపాధి
- కొనసాగుతున్న వనమహోత్సవం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే మహిళా సంఘాల ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో చర్యలు తీసుకుంటుంది. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి రుణాలను మంజూరు చేస్తూ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. పొదుపు చేస్తూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. మహిళా సంఘాలకు మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, విద్యార్థులకు యూనిఫాం కుట్టడం, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. దీంతో వారు ఆర్థిక వనరులను మెరుగుపరచుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నారు. తద్వారా ఆర్థికంగా బలపడుతున్నారు.

ఈ నేపథ్యంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణను రూపొందించాయి. అమృత్ 2.0 కార్యక్రమంతో మున్సిపాలిటీల సుందరీకరణకు ఉమెన్ ఫర్ ట్రీస్ పథకాన్ని ప్రవేశపెట్టి

2 లో..



# రుణమాఫీ కథ.. ముగిసినట్లేనా!

- సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు
- పాత అప్పు తీరదు.. కొత్త రుణం పుట్టదు..
- అసంపూర్తి రుణమాఫీపై తొలగని ఆందోళనలు
- స్పష్టతనివ్వని అధికార యంత్రాంగం
- ఉసూరుమంటున్న రైతు కుటుంబాలు
- అన్నదాతల ఆశలు అడియాశలేనా

**భువనగిరి - ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం 2024 జులై నుంచి మొదలు పెట్టిన రుణమాఫీ పథకం అంతులేని కథగా కొనసాగుతూనే ఉంది. ఆగస్టు 15 నాటికి మూడు విడుతలుగా రుణమాఫీ చేయగా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంకా సుమారు రెండున్నర లక్షల మంది అర్హులైన రైతులు మిగిలి ఉన్నారు. రేషన్ కార్డును ప్రమాణికంగా తీసుకోవడంతో పాటు రేషన్ కార్డు లేకపోవడం, పేర్లు, ఆధార్ నెంబర్లు, పట్టాదారు పాసు పుస్తకాల నెంబర్ల నమోదులో తప్పిదాల పేరుతో వీరిని పక్కన పెట్టేశారు. దాంతో మిగిలిన రైతులంతా నిత్యం ఆందోళనకు దిగడంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. ఈ నేపథ్యంలో గత నెల నవంబర్ 30న నాలుగో విడుత రుణమాఫీ పేరుతో ప్రభుత్వం ప్రకటన చేసింది. జిల్లాల వారీగా రేషన్ కార్డులేని 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతుల పేర్లతో జాబితాలు విడుదల చేస్తూ మాఫీ మొత్తాన్ని ప్రకటించింది.



2 లో..

# ప్రభుత్వ పాఠశాలల్లో.. నాణ్యమైన విద్య

**జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ**



9వ పేజీలో..

# కళాశాలల్లో విద్యార్థుల భవిష్యత్‌ను.. తీర్చిదిద్దాలి

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**

భువనగిరి ,జూన్ 13 ప్రభాతవార్త:

జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య మెరుగు పరచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికంను అదిరోహించి ఉన్నత శిఖరాలు ఎదగాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్

5వ పేజీలో..



# రుణమాఫీ కథ ముగిసినట్లేనా..!

**(మొదటి పేజీ తరువాయి..)**

నాలుగో విడత నల్లగొండ జిల్లాలో 21432 మంది రైతులకు గాను రూ.236.90 కోట్లు సూర్యాపేట జిల్లాలో 15009 మంది రైతులకు రూ.132 కోట్లు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఆరు మాసాలు గడిచిపోతున్నా నేటికీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని అనేక మంది రైతులకు నాలుగో విడత ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో పేర్లు ఉన్నా నేటికీ సదరు రైతుల ఖాతాల్లో మాఫీ నిధులు జమకు నోచుకునే సంఘటనలు సైతం లేకపోలేదు. ఇదిలా ఉండగా రుణమాఫీ కాని మిగతావారికి రకరకాల కొర్రీలతో రుణమాఫీ చేయలేదు. రేషన్ కార్డు లేకపోవడం, ఆధార్, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పిదాలు, రూ.2 లక్షలకు పైగా పంట రుణం ఉండటం తదితర కారణాలతో చాలా మంది రైతులకు రుణమాఫీ జరుగడం లేదు. రుణమాఫీ జరగకపోవడానికి 32 రకాల కారణాలను చూపించారు. అనంతరం రేషన్ కార్డు లేని రైతులు రాష్ట్రంలో 6 లక్షలకు పైగా ఉన్నట్లు గుర్తించారు. ప్రభుత్వం ప్రక్రియను ఇప్పటికీ 4 విడతల్లో పూరిత చేసింది. ఇంకా కొందరికి మాఫీ కాలేదు. ప్రక్రియలో భాగంగా రైతుల కుటుంబ నిర్ధారణ బాధ్యతలను ప్రభుత్వం వ్యవసాయ శాఖకు అప్పగించింది. ఆ శాఖ అధికారులు క్లస్టర్ల వారీగా రైతుల వివరాలను ప్రత్యేకంగా రైపొందించిన యాప్లో నమోదు చేశారు. ఆధార్ కార్డులో చిరునామా, ఇంటి పేరు, బ్యాంకు ఖాతాల్లో మారోలా3 ఉండటం, పట్టాపాసు పుసకం లేని వివరాల వంటివి బ్యాంకర్లకు అప్పగించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో నమోదు చేశారు. వీటికి తోడు రూ.2 లక్షలకు పైగా ఉన్న మొత్తాన్ని బ్యాంకుల్లో చెల్లిస్తే మాఫీ చేస్తామని ప్రకటించారు. దీంతో నాలుగో విడత మాఫీ నిధుల కోసం అర్హులైన రైతులు ఆశగా ఎదురు చూసిన ఆడియాసలే మిగిలాయి. ఉమ్మడి నల్లడొండ జిల్లాలోనూ రేషన్ కార్డు లేని వారు వేల సంఖ్యల్లో ఉన్నారు. సాంకేతికంగా అనేక సమస్యలను పరిష్కరించి న రపతి రైతుకు రుణమాఫీ జరిగేలా చూస్తామని అప్పట్లో ప్రబుత్వం ప్రకటించి అర్హులను గుర్తించడానికి సర్వే చేపట్టింది. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ సైతం 10 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. కుటుంబ నిర్ధారణ సర్వేలో రేషన్ కార్డులు లేని 21340 మందిని వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేశారు. కానీ ఇప్పటికీ వారి రుణాల మాఫీ విషయంలో ఏ నిర్ణయమూ తీసుకోలేదు.

### యాదాద్రి భువనగిరి జిల్లాలో రుణమాఫీ నిధులు జమ ఇలా..

రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించి సుమారుగా ఏడాది కావస్తున్నా జిల్లాలో నేటికీ అనేక మంది రైతులకు రుణమాఫీ నిధులు జమకు నోచుకోవడం లేదు. రుణమాఫీ నాలుగు విడత కింద రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. ఈ కేటగిరీ కింద జిల్లాలో 720 మంది రైతులు ఉన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో రూ.71.10 కోట్లు జమ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయినా నేటికీ అనేక మంది రైతుల ఖాతాల్లో జమ కాలేదు. మొదటి విడతలో భాగంగా రూ.లక్షలోపు రుణాలను మాఫీ చేసింది. 36081 మంది రైతుల ఖాతాల్లో రూ.197.53 కోట్లు జమ చేసింది. రెండో విడతలో రూ.ల నుంచి రూ. 1.50 లక్షల వరకు మాఫీ చేసింది. ఇందులో 19580 మంది రైతుల ఖాతాల్లో రూ.190.53 కోట్లు వేసింది. మూడో విడతల్లో 12855 మంది రైతులకు గాను రూ. 628.72 కోట్లు జమ చేయాల్సి ఉండగా ఇందులో 882 మంది రైతుల ఖాతాల్లో సాంకేతిక సమస్యలు ఉన్టన్లు పేర్కొనడంతో సుమారుగా రూ.57.94 కోట్ల నిధులు నిల్చిపోయాయి.

### రూ.2 లక్షలకు పైన ఉన్న రుణాల మాఫీపై విధి విధానాలు ఏమిటో..

ప్రభుత్వం రూ.2 లక్షలకు పైగా రుణమాఫీకి సంబంధించి ఎలాంటి విధి విధానాలు ప్రకటించలేదు. ఈ రైతులకు సంబంధించి ఉత్తర్వుల్లో ఒకే ఒక్క అంశాన్ని మాత్రమే ప్రస్తావించింది. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న కుటుంబం ముందుగా రూ.2 లక్షలకు పైగా ఎంత రుణం ఉన్నదో ఆ మొత్తాన్ని బ్యాంకుల్లో జమ చేస్తే ప్రభుత్వం రూ.2 లక్షలు జమ చేస్తుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో రూ.2 లక్షలకు పైగా ఉన్న రుణాన్ని ఎలా చెల్లించాలి.. ఎప్పటి వరకు చెల్లించాలనే అంశంలో స్పష్టత ఇవ్వలేదు. అయినా అనేక మంది రైతులు దొరికిన చోట అప్పులు, సప్పులు చేసి రూ.2 లక్షలకు పైగా ఉన్న రుణాలను పూర్తిగా చెలినంచిన సంఘటనలు జిల్లాలో ఉన్నాయి. ఇంత వరకు సాంకేతిక కారణాలతో మిగిలిపోయిన రుణమాఫీ నిధులతో పాటు రూ.2 లక్షలపైన ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తుందో, చేయదో స్పష్టత న్విలేక పోతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్లాన్లో

ఏమైనా ఉందా అనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమౌతున్నాయి.

### పరిష్కారంపై కొరవడిన స్పష్టత..

జిల్లాల వారీగా నాలుగో విడత రుణమాఫీ ఎంత మేర నిధులు అవసరం కానున్నాయనే దానిపై వివరాలు సేకరించింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ, లీడ్ బ్యాంకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని రుణమాఫీకి నోచుకోని రైతుల సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. అయినా అధికారులు ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడంపై రైతు సంఘాల నేతలు అసంపృప్తి వ్యక్తం చేస్తున్నారు.



# రైతు నేస్తం కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్యక్రమానికి ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని కలెక్టర్లకు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు నేస్తం కేంద్రలలో కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటివరకు 500 కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాలకు అదనంగా మరో 1000 కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయం ద్వారా నిపుణులు ఏ పంటలు వేసుకోవాలి, ఆధునిక సాగు విధానాల గురించి రైతులకు తరచూ సూచనలు ఇస్తారని సీఎస్ తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కోసం ప్రతి రైతునేస్తం కేంద్రంలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు మండల స్థాయి అధికారిని నియమించాలని కలెక్టర్లను కోరారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా బలోపేతంపై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

అమలు చేసేందుకు నిర్ణయించాయి. మున్సిపాలిటీల పరిధిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ పథకం కింద మున్సిపాలిటీలలో మొక్కలు నాటాలి. దీంతో మహిళలకు ఉపాధి కలుగుతుంది. మొక్కలను నాటి పెంచే బాధ్యత మున్సిపాలిటీ అధికారులు మహిళా సంఘాల సభ్యులకు అప్పగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఉమెన్ ఫర్ ట్రీస్ పథకం అమలుకు మెప్మా అధికారులు మహిళా గ్రూపులను గుర్తించి ఎంపిక చేశారు. మొక్కలు పెంచే ఆసక్తి ఉన్న గ్రూపులను ఎంపిక చేయటం జరిగింది. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. కోదాడ, సూర్యాపేట, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో 50.66 లక్షల అంచనా వ్యయం నిర్ణయించారు. ఐదు మున్సిపాలిటీలలో 5698 మహిళా సంఘాలు ఉన్నాయి. వీటిల్లో 56,980 మంది సభ్యులు ఉన్నారు. ఐదు మున్సిపాలిటీలలో ఆరు సంఘాలను ఎంపిక చేసి ఎనిమిది వేల మొక్కలు నాటాలని లక్ష్యంతో ప్రదేశాలను గుర్తించారు. మొక్కల కొనుగోలు, గుంటలు తీయడము, మహిళలకు కావలసిన కిట్లు, వేతనాలకు అయ్యే ఖర్చులను అంచనా వేసి 50.66 లక్షలు అవసరమని నిర్ణయించారు. ఈ మేరకు అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఆరు సంఘాలను అమృతం మిత్రులకు ఎంపిక చేశారు. ఈనెల ఐదున మహిళా సంఘాల సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం కొనసాగుతుంది. 200 మొక్కలను ఒక సభ్యురాలు సంరక్షించేలా చర్యలు తీసుకోవాలి. మొక్కలు నాటిన దగ్గర నుండి రెండేళ్ల పాటు పూర్తి బాధ్యత మహిళా సంఘాలది. రెండు సంవత్సరాల పాటు అయ్యే ఖర్చులను ప్రభుత్వము మహిళా సభ్యులకు అమృతం 2.0 కింద ఇవ్వనుంది. ఇందుకు రోజు కొంత సమయాన్ని కేటాయించి మొక్కలకు నీళ్లు పోయడం వాలిపోకుండా కర్రలు పాతడము చేయాలి. ప్రభుత్వం ఇచ్చే నిధులను మొక్కలు కొనుగోలు గుంటల తవ్వకాల కోసం ఖర్చు చేయగా మిగిలిన నిధులను సంఘాల సభ్యులకు వేతనాల కింద చెల్లిస్తారు. ప్రస్తుతము మున్సిపాలిటీల పరిధిలో ఈ అమలు జరుగుతుంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంతో పాటు ఉపాధి కలుగుతుందని మహిళలు అంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాన్ని ప్రవేశపెట్టి మంచి నిర్ణయం తీసుకున్నట్లు మహిళా సంఘాలు పేర్కొంటున్నాయి. ఇది ఇలా ఉండగా నర్సరీలలో పెంచిన మొక్కలను వనమహోత్సవ కార్యక్రమంలో నాటేందుకు సిద్ధం చేశారు. ఇప్పటికే సూర్యాపేట జిల్లాలోని పలు మండలాల్లో మొక్కలు నాటుతున్నారు. వర్షాలు బాగా కురవగానే మరిన్ని మొక్కలు నాటేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. సూర్యాపేట జిల్లాలో 59 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికీ 54 లక్షల పైఛిలుకు మొక్కలు సిద్ధంగా ఉంచారు. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు గాను ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. జిల్లాలో డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో 475 నర్సరీలు ఉన్నాయి. ఈ నర్సరీలో 50.02 లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచారు. ఈ సంవత్సరం డిఆర్డిఓ ఆధ్వర్యంలో 28.87 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా మిగిలిన మొక్కలను వనమహోత్సవం లో భాగస్వాములుగా ఉన్న మరో 18 శాఖలకు మొక్కలు అందించేందుకు సిద్ధం చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఐదు నర్సరీలను ఏర్పాటు చేసి 2439 లక్షల మొక్కలు పెంచి నాటేందుకు సిద్ధంగా ఉంచారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 1.93 లక్షల మొక్కలు పెంచి నాటేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా 54,39,100 మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించారు. మొక్కలు నాటిన తర్వాత సంరక్షించేందుకు ట్రీ గార్డులు వాచర్లను సిద్ధం చేశారు. ఖాళీ స్థలాలను గుర్తించి గుంటలు తీయించారు. నిర్ణయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈసారి పండ్లు, నీడనిచ్చే మొక్కలు, పూలు, ఔషధ మొక్కలను పెంచనున్నారు.

డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నాటిన మొక్కల ను ఉపాధి హామీ కూలీలు సంరక్షణ బాధ్యతలు తీసుకుంటున్నారు. మున్సిపాలిటీలలో మొక్కల సంరక్షణ బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించారు. అటవీశాఖ, డి ఆర్ డి ఏ, విద్యాశాఖ, రోడ్లు భవనాలు, నీటిపారుదల, వ్యవసాయ శాఖ, రెవిన్యూ, ఆబ్కారి, మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి, వైద్య ఆరోగ్య, హోంశాఖ, పరిశ్రమలు, హార్టికల్చర్, సాంఘిక సంక్షేమ, గిరిజన, బీసీ సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటేం దుకు లక్ష్యాలను నిర్ణయించారు. జిల్లాలో అత్య ధికంగా డిఆర్డిఓ ఆధ్వర్యంలో 28,870 లక్షల మొక్కలు నాటనున్నారు. రెండవ స్థానంలో మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ 15. 53 లక్షల మొక్కలు నాటనున్నారు. అతి తక్కువ గా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4.5 వేల మొక్కలు నాటనున్నారు. ఈ మేరకు అధికారులు వన మహోత్సవ కార్యక్రమం విజయవంతానికి చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా పట్టణాలలో ఉమెన్ ఫర్ ట్రీస్ పథకము కొనసాగుతుంది.

# ఆపరేషన్ కగార్‌ను ఖండిస్తున్నాం

## -మావోయిస్టు నేత మోహన్

**చర్ల, ప్రభాతవార్త :**

జూన్ 03,2025న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో విష్ణుదేవ్ ప్రభుత్వం మూడు జిల్లాల నుంచి ఇతర దళాలను మొహరించి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించిందని, ఈ ఆపరేషన్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(మావోయిస్టు) పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ శుక్రవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 3 నుండి జూన్ 9 వరకు జరిగిన ఈ ప్రచారంలో బీజాపూర్, దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల నుండి వేలాది మంది డీఆర్జీ, కోబ్రా, సీఆర్‌పీఎఫ్ మరియు ఇతర పోలీసు దళాలు పాల్గొని ఇర్పగుట్ట గ్రామంలో నివసిస్తున్న కుడియం మహేష్‌ను చేతుల్లో పట్టుకుని నుదుటిపై రాళ్లతో కొట్టి చంపారని, జూన్ 3 నుండి జూన్ 9 వరకు జరిగిన మారణహోమంలో కామ్రేడ్ గౌతమ్ దాదా (సీసీఎం,యునైటెడ్ ఆంధ్ర ప్రదేశ్), కామ్రేడ్ భాస్కర్ (తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, కొమరం భీమ్ మంచిర్యాల డివిజన్ కమిటీ కార్యదర్శి), కామ్రేడ్ లాల్సు, కామ్రేడ్ రజని, కామ్రేడ్ రైని, కామ్రేడ్ సంతోష్ లతో పాటు, నగ్నంగా చేసి దారుణంగా హింసించబడ్డారని ఆరోపించారు. మా వెస్ట్ బస్తర్ డివిజనల్ కమిటీ ఈ మారణహోమాన్ని తీవ్రంగా ఖండిస్తోందని, మరియు అన్ని వర్గాల దోపిడీకి గురైన మరియు అణచివేతకు గురైన ప్రజలు ఈ మారణహోమానికి వ్యతిరేకంగా తమ గొంతును పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ విప్లవాత్మక ఉద్యమాన్ని అంతం చేయడానికి, గిరిజనులను నీరు, అడవి మరియు భూమి నుండి తరిమికొట్టడానికి, సహజ ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి, ఆపరేషన్ కాగర్ పేరుతో ఈ మారణహోమం జరుగుతోందని, ఈ ఆపరేషన్ సమయంలో, అరపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు గ్రామస్తులు, అన్నపూర్ గ్రామస్తులు సమీపంలోని నదిలో చేపలు పట్టే 25 మందిని పోలీసులు అరెస్టు చేశారు కానీ వారిని మీడియా ముందు హాజరుపరచలేదని, వారిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు. ఎడపల్లి, ఇర్పగుట్ట, శిన్నకకలర్, బెడ్డక్కలర్ మరియు అన్నపూర్, టెకమెట్ట బీచ్ అడవులలో, జూన్ 6న మధ్యాహ్నం 12 గంటల నుండి జూన్ 7న ఉదయం 5 గంటల వరకు పోలీసు దళాలు ఆధునిక ఆయుధాలతో అడపాదడపా కాల్పులు జరిపాయని, దీంతో యుద్ధ వాతావరణం నెలకొందని, సమీప గ్రామాల ప్రజలు నిద్రలేమితో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారని పేర్కొన్నారు. కావున మేధావులు, మానవ హక్కుల సంస్థలు, ప్రజానుకూల జర్నలిస్టులు, గిరిజన సంక్షేమ కార్యకర్తలు, విద్యార్థులు మరియు నిరుద్యోగులు రంగంలోకి దిగి నిష్పాక్షిక దర్యాప్తు చేసి ప్రపంచానికి సత్యాన్ని అందించాలని కోరారు.

# పామాయిల్ పంట తెలంగాణ రైతులకు వరం

: కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 13:** పామాయిల్ పంట తెలంగాణ రైతులకు వరమని ప్రతి రైతు కేవలం ఒక్క పామాయిల్ మీదనే ఒక ఎకరానికి 1,25,000 వేల నికర ఆదాయం పొందవచ్చని జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం అనుముల మండలం, ఈశ్వర్ నగర్ గ్రామం లో ఉద్యాన శాఖ వారి సహకారం తో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యం లో, పగడాల చిన్న మారి రెడ్డి పొలం లో 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్' లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పతంజలి కంపెనీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంట తెలంగాణ రైతులకు వరం' అని, ప్రతి రైతు కేవలం ఒక్క పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ. లక్ష ఇరువై ఐదు వేల నికర ఆదాయం పొందవచ్చు అని, అంతేకాకుండా, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 4050 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు అని సూచించారు. మొదటి మూడు సంవత్సరాల వరకు ఎలాంటి కూరగాయలైనా, పప్పు దినుసుల పంటలైన, పూల తోటలైన అంతర పంటగా వేసుకోవచ్చు అని సూచించారు. అలాగే నాలుగవ సంవత్సరం నుండి నీడలో పెరిగే పంటలు అయినటువంటి ఒక్క, కోకో పంటలను కూడా అంతర పంటలుగా



వేసుకోవచ్చని అక్కడికి వచ్చిన రైతులకు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా పామ్ ఆయిల్ కి విపరీతమైన డిమాండ్ ఉందని, నీటి వసతి ఉన్న ప్రతి ఒక్క రైతు ఆయిల్ పామ్ ని సాగుచేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తోంది అని అందులో ముఖ్యంగా బిందు సేద్యం పై శీది మరియు శీగి రైతులకు 100!! రాయితి, తీది లకు 90!!, వీది లకు 5 ఎకరాల లోపు ఉంటే 90!!, 5 ఎకరాలకు ఎక్కువ ఉంటే 80!! రాయితి ని ప్రభుత్వం కల్పిస్తుంది, వీటితో పాటు మొక్కల కొనుగోలుపై కూడా ప్రభుత్వం సబ్సిడీ నీ అందజేస్తుంది (ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు కడితే సరిపోతుంది). అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోంది. కాబట్టి రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని సూచించారు. నల్లగొండ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి అనంత రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ ఒక భవిష్యత్ పంట అని, 6070 సంవత్సరాల వరకు తిరుగులేదు అని, శాశ్వత నీటి వసతి ఉన్న ప్రతి ఒక్క రైతు పామ్ ఆయిల్ చెట్లను వెంటనే నాటుకోండి అని సూచించారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలా రైతులకు సహాయపడుతామని మాటిచ్చారు. పతంజలి కంపెనీ డీజీఎం యాదగిరి మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ని పెట్టి ఆయిల్ పామ్ పై రైతులకు సాంకేతిక సమాచారాన్ని అందిస్తున్నామని, ఈ యొక్క అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే నాగార్జున సాగర్ నియోజకవర్గం లోనే పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పెడుతున్నామని రైతులు ఎవ్వరూ అధైర్య పడొద్దని సూచించారు. ఈ సమావేశంలో నాగార్జున సాగర్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి మురళి ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. మొక్కల నమోదు, సాగు విధానం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమం లో పతంజలి జిల్లా మేనేజర్ డా, మధుసూదన్ రెడ్డి, కుందూరు వెంకట్ రెడ్డి, కాకునూరి నారాయణ, జూపల్లి శ్రీను, ఇతర ప్రగతి శీల రైతులు, ఫీల్డ్ ఆఫీసర్ సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్స్ రాజు, కోటేష్, సక్రూ, శ్రీను, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

*వలిగొండ జూన్ 13 ప్రభాత వార్త :*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని అక్కంపల్లి గ్రామ భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. వివరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన బి అనిల్ టోల్ ప్లాజా లో ఉద్యోగం చేస్తున్నాడు. అతని అత్తగారు ఊరైన రామన్నపేట మండలం పల్లివాడ కు వస్తుండగా అక్కంపల్లి సమీపంలో తన బైక్ గుంతలో పడి క్రింద పడిపోగా వెనుక నుండి వస్తున్న లారీ అతని కాళ్ళ మీద నుండి పోగా తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహన సిబ్బంది అతనిని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 వాహన సిబ్బంది తెలిపారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*అనంతగిరి జూన్ 13 ప్రభాత వార్త:*



అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. మండల పరిధిలోని గొండ్రియాల గ్రామ శివారులోని పాలేరు వాగు నుండి రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు రెవిన్యూ అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. అనంతరం పోలీసులు ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరిలించినట్లైతే వారిపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య

*పెద్దవూర జూన్ 13 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్యా అందుతుందని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించాలని ఎంఈఓ తరి రాము తల్లిదండ్రులకు సూచించారు. ఎంపిపి ఎస్ బసిరెడ్డిపల్లి పాఠశాలలో శుక్రవారం పలు కార్య క్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు బ్యాగుల పంపిణీ పాఠశాల అభివృద్ధి పట్ల మక్కువతో ముందుకు వచ్చిన దాత శ్రీ ఇసురాజు వెంకటేశ్వర్లు సహకారంతో.., విద్యార్థులకు నూతన స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా బ్యాగులు అందజేశారు. వెల్మగూడెం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు నోట్ బుక్స్ పంపిణీ దాత రమేష్ ,కళ్యాణి బుక్ స్టాల్ హాలియా వారి సహకారం తో నోట్ బుక్స్ ఎంఈఓ పంపిణీ చేశారు. సామూహిక అక్షరాభ్యాసం 1వ తరగతిలో కొత్తగా చేరిన చిన్నారుల కోసం ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం బసిరెడ్డి



పల్లి.., వెల్మగూడెం, చింతపల్లి పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో హెడ్మాస్టర్ దుర్గా ప్రసాద్, ఉపాధ్యాయులు సైదులు, సి ఆర్ పి శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రకళ, తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు, మస్కూరి ఈదయ్య , గ్రామ కార్యదర్శి శ్రీ శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

### తాటి చెట్టు కూలి గీత కార్మికునికి తీవ్ర గాయాలు..

మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలింపు



**నకిరేకల్. ప్రభాతవార్త. జూన్ 13** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కొప్పు పెద్ద శీను (44) వ/రామయ్య శుక్రవారం రోజు ఉదయం తాడిచెట్టు ఎక్కుతున్న సమయం లో ఎక్కిన తాడిచెట్టు అకస్మాత్తుగా తాటి చెట్టు కూలి పోవడంతో తాడిచెట్టు పైనుండి పడడంతో తీవ్ర గాయాలు అయ్యి ఆపస్మానిక స్థితిలో ఉన్న అతని హాస్పిటల్ కి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకి తరలింపు

## మా గ్రామానికి చెందిన వారికే ఉద్యోగ అవకాశం కల్పించాలని పులిచెర్ల గ్రామస్తుల వినతి

**పెద్దవూర జూన్ 13 ప్రభాతవార్త** మా గ్రామానికి చెందిన వారికే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఐ సి డి ఎస్ అధికారికి శుక్రవారం పులిచర్ల గ్రామ స్తులు వినతిలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి పెరిగిన జనాభాకు అనుగుణంగా రెండవ అంగన్వాడి కేంద్రం మంజూరు కై గత 3 సంవత్సరాల క్రితం తమరికి దరఖాస్తు చేసుకున్నామని గుర్తు చేశారు. మేము ఇచ్చిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకొని ఉన్నతాధికారుల ద్వారా మా గ్రామానికి రెండవ అంగన్వాడి కేంద్రం మంజూరు చేసినందుకు ఐసిడిఎస్ అధికారినికి పులిచెర్ల గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రమోషన్ ద్వారా భర్తీ చేయకుండా మా గ్రామానికి చెందిన వ్యక్తినే నూతన అపాయింట్మెంట్ ద్వారా భర్తీ చేసి మరొక కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించాలని వినతిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులైన బొడ్డుపల్లి చంద్రశేఖర్, బుడుగపాక సత్యనారాయణ, కంభంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో బడిబాట కార్యక్రమం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్13 :*




నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనిలోని ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు,చలకుర్తి సెక్టార్ పరిధిలోని నాలుగవ అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ గౌసియా బేగం ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ పరిధిలో అంగన్వాడి బడిబాట ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరముల నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. ప్రీ స్కూల్ విద్యకై ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల భారం భరించుటకంటే అంగన్వాడి కేంద్రాలలో తమ పిల్లలను చేర్పించడం వలన పౌష్టికాహారం తో పాటు పరిశుభ్రత పై అవగాహన కల్పించడంతోపాటు, ఆటపాటలతో ప్రీ స్కూల్ విద్యను నేర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారదా దేవి, రాజేశ్వరి, అంగన్వాడి ఆయా సుజాత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు

### కబ్జాదారులపై చర్య తీసుకోవాలంటూ వినతి



**కట్టంగూర్, జూన్ 13, ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సధస్సు కార్యక్రమంలో భాగంగా ఈదులూరు గ్రామంలోని చెరువులు పరిధి కుంటలలో అక్రమంగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని, కావున వారిపై కఠిన చర్యలు తీసుకొని వాటిని సర్వే చేసి వాటి హద్దులతో గ్రామ పంచాయితీకి అప్పగిం చాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఈదులూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి గ్రామ సభలకు విచ్చేసిన రెవిన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల ఉపాధ్యక్షులు చిలుకల రాములు, బూత్ అధ్యక్షులు పొన్న రమేష్, సిరుపురం వేంకటాద్రి, ఆవుల అశోక్, ఉపాధ్యక్షులు నిమ్మనగోటి రాములు, నకిరేకంటి యాదయ్య, యువమోర్చ మండల నాయకులు చొక్కల్లా చరణ్ పాల్గొన్నారు.

## విమాన ప్రమాద మృతులకు నివాళులు



**కోదాడ, జూన్ 13, ప్రభాతవార్త:**
అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల సమైక్య అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు. ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు సహా ఎంతో భవిష్యత్ ఉన్న వైద్య విద్యార్థులు మరణించడం బాధాకరమని రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సొందిమియా, ఏడియం సంజీవయ్య, ఏబీఎమ్ రాము, పోతుగంటి వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, సుబ్రమణ్యం, అహమ్మద్ అలీ, వీరారెడ్డి, రాజశేఖర్, అమర్ సింగ్, విజయ శంకర్, కన్నయ్య, సైదా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రాజీ మార్గంతో ఇరువురు విజయం సాధించవచ్చు

#### జాతీయ మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల జూన్ 13 ప్రభాతవార్త**
రాజీ మార్గంతో ఇరువురు విజయం సాధించవచ్చని, ఈ నెల 14 శనివారం రోజు జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిబంధనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షి దారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు . రాజీ మార్గమే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంబంధిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

## కొత్త రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

**మునగాల జూన్ 13 ప్రభాతవార్త**
ఈ వానాకాలం సీజన్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పంట పెట్టుబడి సహాయ పథకం అయిన రైతు భరోసా పథకానికి కొత్త రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి బి .రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఈనెల 5 తేదీ లోగా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు , గతంలో పట్టాదారు పాస్ పుస్తకం వచ్చి ఉండి ఇప్పటివరకు దరఖాస్తు చేయని రైతులు ఎవరైనా ఉంటే వారు దరఖాస్తు అందించాలన్నారు.ఈ రైతు భరోసా పథకం కోసం ఈనెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.గతంలో రైతుబంధు నేటి రైతు భరోసా పథకం పొందుతున్న రైతులు ఎవరైనా వారి బ్యాంక్ అకౌంట్ మార్చుకోవాలన్న దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రైతు భరోసా దరఖాస్తు చేసుకునేందుకు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ , రెవిన్యూ శాఖ నుంచి ఇచ్చిన నమూనా పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్ దరఖాస్తు ఫారం లతో ఈ నెల 20 లోగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారు లకు దరఖాస్తు ఫారం అందించాలన్నారు.

## హుండీ పగలగొట్టి డబ్బులు చోరీ

**నడిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:**
మండలంలోని వేణుగోపాలపురం గ్రామ పరిధిలో శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలో ప్రవేశించి హుండీ తాళం పగలగొట్టి కొంత మొత్తంలో నగదు ఎత్తికెళ్ళినట్లు దేవాలయ చైర్మన్ దారపునేని నరేష్ తెలిపారు. ఆలయ ప్రధాన ద్వారం తాళాన్ని పగలగొట్టి లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డట్లు శుక్రవారం గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు సమాచారం

## ప్రధాన కార్యదర్శిగా నియామకం



**నడిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:**
జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన నూనె నాగన్న నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం నాగన్న అందుకున్నారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ తనను గుర్తించి ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం ప్రకటించారు. జిల్లాలో ఆర్యవైశ్య సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుల ప్రచారం



**నడిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:**
బడిబాటలో భాగంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కరపత్రాలతో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పాఠశాలలో పదవ తరగతిలో సాధించిన ఫలితాలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను కరపత్రాల్లో ప్రచురించి ప్రచారం చేశారు. విద్యార్థుల నమోదు పెంపుకు కృషి చేయాలని ఎంఈఓ ఉపేందర్ రావు కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శోభన్ బాబు, కత్తి వెంకటేశ్వర్లు, మిరాజ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**నడిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి సింగ్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఉపాధి పథక మేట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పనులు వేగవంతం చేయాలని, ప్రతి పనిలో నాణ్యత ఉండాలన్నారు. ఏ ఏ పనులు చేస్తున్నారు వివరాలను తెలుసుకున్నారు. పనులను పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలన్నారు. కూలీలకు వేతనాలను చెల్లించే విషయంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. మేట్లు దగ్గరుండి పనులను చూడాలన్నారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవీందర్ నాయక్, ఈసీ శ్రీనివాస్, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన టూల్ కిట్లు పంపిణీ

**నడిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:**
మండలంలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన నలుగురికి శుక్రవారం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద 15 వేల రూపాయలు



విలువచేసే టూల్ కిట్లు పంపిణీ చేశారు. తపాల శాఖ అధికారుల చేతుల మీదుగా ఈ కిట్లు అందజేసినట్లు సిఎస్సి సెంటర్ నిర్వాహకుడు మేకల నాగరాజు తెలిపారు. గ్రామానికి చెందిన వెంకన్న, సతీష్, లక్ష్మయ్య లకు ఈ కిట్లు అందజేశారు. అర్హులందరికీ అందజేస్తున్నట్లు నాగరాజు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు.

## కోదాడ వార్త



## సామూహిక అక్షరాభ్యాసం



**నడిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని గ్రహించారు. స్థానిక మండల పరిషత్ కాలనీ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు అక్షరాలను దిద్దబెట్టారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అదేవిధంగా రత్నవరం పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించగా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండారు శోభారాణి విద్యార్థులకు పలకలు బలపాలు బహూకరించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అక్షరాలను దిద్దపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంద పుల్లయ్య, ఉపాధ్యాయులు కరుణ, బాలకృష్ణ, నందిగామ రామారావు, గురు స్వామి, అంగన్వాడి టీచర్లు సాయమ్మ, సర్వీస్ పర్సన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్ కు సన్మానం



**నడిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:**
స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన షేక్ నాజ్మీన్ పదవ తరగతి లో అధిక మార్కులు సాధించి మండల టాపర్ గా నిలవడంతో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు బాలికను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. 2000 రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. చదువులో మరింత రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. చదువుకు పేదరికము అడ్డు కాదని నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంపునకు కృషి చేయాలి

**నడిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రతి అధ్యాపకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హేమచంద్ర కోరారు. శుక్రవారం నడిగూడెం కె ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .అనంతరం ప్రిన్సిపాల్ అధ్యాపకులతో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ సకాలంలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని కోరారు. కళాశాలకు విద్యార్థులు వచ్చేందుకు బస్సు సౌకర్యం హాస్టల్ వసతి కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ డి . విజయ నాయక్ డిప్యూటీ సెక్రటరీ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అధ్యాపకులు ఎస్కే జాన్ పాషా, శ్రీధర్, మహేష్, కృష్ణ, నాగరాజు, ఉపేందర్, టి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రజిత, ఈశ్వర్, కే శ్రీనివాస్, తేజశ్రీ వీరన్న, సుజాత, ధనుంజయ్, నగేష్, హేమలత ,నాగరాణి, శైలజ ,మనీ, వెంకటేశ్వర్లు, నాగరాజు, పాల్గొన్నారు.

భువనగిరి




# భూ సమస్యలు పరిష్కరించడమే భూభారతి లక్ష్యం

*భువనగిరి రూరల్ జూన్ 13 ప్రభాతవార్త*

:భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరమవుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం భువనగిరి మండలం లోని పెంచికల్ పహాడ్ గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025, ద్వారా రెవెన్యూ గ్రామ సభలలో రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అధికారులు పహానీ లతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని



అన్నారు. పెంచికల్ పాడు గ్రామంలో 47, బొల్లెపల్లిలో17 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ అంజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనవిద్యా



*భువనగిరి రూరల్ జూన్ 13 ప్రభాతవార్త*

:భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతి గదులకు సంబంధించిన స్మార్ట్ టీవీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీసీఈఓ ఎన్ శోభారాణి, డీఈవో సత్యనారాయణ లు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అయినప్పటికీ ప్రవేట్ పాఠశాలకు ధీటుగా స్మార్ట్ టీవీలతో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తల్లితండ్రులు అపోహలు మానుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగస్వాములైన ర్యాకల శ్రీనివాస్ ను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ప్రతీ మండలానికి ఒకరు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ సిహెచ్ శ్రీనివాస్, భువనగిరి మండల ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి , ఎంపీఓ దినకర్, తాజ్ పూర్ గ్రామ పంచాయతీ సెక్రటరి వెంకటేష్, ఏపిపిసి చైర్మన్ ఒరుగంటి రమ్య, తాజ్ పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఎంపికలు

*వలిగొండ జూన్ 13 ప్రభాతవార్త*

:హకింపేటలోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాల కోసం జుది, లీదీ, శీతిగిబి డైరెక్టర్, గిబిళీళీ ఆదేశాల మేరకు ఎంపికలు నిర్వహించనున్నారు.ఈ నెల 7 నుండి ఆన్లైన్ లో విద్యార్థులు తమ పేరును రిజిస్ట్రేషన్ ఈ సైట్మ్ లో చేసుకోవాలని తెలిపారు.మండల స్థాయి ఎంపికలు ఈనెల 17062025 న స్థానిక శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించబడును.ప్రవేశం కోరే విద్యార్థులు 01092016 నుండి 3108 2017 మధ్య జన్మించి ఉండాలి. ప్రస్తుత పాఠశాల నుంచి పొందిన బోనాఫైడ్ సర్టిఫికెట్ తహసీల్దార్, పంచాయతీ, మునిసిపాలిటీ కార్పొరేషన్ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు 83వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ కాపీలు,ఆధార్,కుల ధృవీకరణ పత్రం,అలాగే ఈ ఎంపిక పూర్తిగా దేహదారుఢ్యం కి సంబంధించినవి.30 మీటర్లు ఫ్లయింగ్ స్టార్స్,,800 మీటర్లు పరుగు,6!!10 షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ ,ఎత్తు,బరువు తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆసక్తి కల విద్యార్థులు మండల విద్యా అధికారి.యస్. భాస్కర్ మొబైల్ నెం.9948655010 గానిజి. స్వామి రాజు గారు పి డి9440866962. నెంబర్లను సంప్రదించాలని మండల విద్యాధికారి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలలో తెలిపారు.

# కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

*భువనగిరి ,జూన్ 13 ప్రభాతవార్త:*

జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య మెరుగుపరచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఆదేశించారు.బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికంను అదిరోహించి ఉన్నత శిఖరాలు ఎదగాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కళాశాల ప్రిన్సిపల్స్ తో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... కళాశాల వారిగా ఇచ్చిన అడ్మిషన్ల టార్గెట్ ల్లో ఎన్ని అడ్మిషన్లు వచ్చాయని సమీక్షించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం అందిస్తున్న సకల సౌకర్యాల, బోధన గురించి తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. విద్యార్థులు ఒక ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా పేద విద్యార్థులకు లెక్చరర్ మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు



.టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలిచి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.ఈ సమీక్షలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## పలువురు మంత్రులను కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

*భువనగిరి, జూన్ 13 ప్రభాతవార్త :*

రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను, నూతనంగా నియామకమైన షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన , మైనార్టీల సంక్షేమం, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. లడ్డు ప్రసాదం ఈ సందర్భంగా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి లడ్డు ప్రసాదమును వారికి అందజేశారు గొల్ల కురుమల జనాభా ప్రకారం గొల్ల కురుమల కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో జరగబోయే అభివృద్ధి పనులు ,పలు సమస్యలపై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంత్రుల దృష్టికి తీసుకుపోగా వారు సానుకూలంగా స్పందించారు ఆలేరు నియోజకవర్గం లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పట్ల ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు.





## సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

*భువనగిరి రూరల్ జూన్ 13 ప్రభాతవార్త :*

అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి పట్ల సీపీఎం జిల్లా కమిటీ సంతాపంప్రకటించింది.ఈ ప్రమాద కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరుపాలని, విమానంలో టెక్నికల్ సమస్యలు ఉన్నాయనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో వైఫల్యం చెందిన కేంద్ర ప్రభుత్వం పూర్తి భాద్యత వహించాలి.నిస్పక్ష పాత విచారణ జరిపి పూర్తి వివరాలు వెల్లడించాలి.భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని జహంగీర్ డిమాండ్ చేశారు.

## బాల కార్మికులతో పని చేపిస్తే కఠిన చర్యలు తప్పవు

**భాస్కర్ రావుస్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

*భువనగిరి రూరల్ జూన్ 13 ప్రభాతవార్త:*

బాల కార్మికులతో పనిచేపిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు హెచ్చరించారు. శుక్రవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు హాజరై బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవ ర్యాలీ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ బాల కార్మిక చట్టాల గురుంచి కర్మగారాలు ఫ్యాక్టరీ . హోటల్స్. కిరా ణషాప ు్రలు.ఇటుకబట్టీలు.కోళ్ల ఫారాలలో 18 సంవత్సరాల లోపు బాలలను పనులలో పెట్టుకున్నట్లయితే యాజమనులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. పనిలో పెట్టుకున్నట్లయితే 2 సంవత్సరాల జైలు శిక్ష, 50 వేల రుపాయాల జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు ర్యాలీలో పాల్గొని షాపు యజమానులు బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమలో డిఆర్ డిఓ నాగిరెడ్డి, డిఐఈఓ రమణీ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి , సిడీపిఓ శైలజ, మోయిజుద్దీన్ , జిల్లా బాలల పరిరక్షణ విభాగం ,సఖీ విభాగం డిఎల్ సిప సిబ్బంధి ,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి , స్కోప్ ఎన్జిఓ , అంగన్వాడీ టీచర్లు ,విద్యాశాఖ సిబ్బంధి , విద్యార్థులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా సమీకృత (ఇంటిగ్రేటెడ్)మార్కెట్ పనులు

**..ఏడాదికాలంగా నిలిచిన పనులు**

**...రోడ్లపైనే విక్రయాలు...ట్రాఫిక్‌తో ప్రజల సతమతం..**

*చండూరు,13జూన్,(ప్రభాతవార్త):*

చండూరు మున్సిపాలిటీ,పరిసర గ్రామాల ప్రజల సౌలభ్యంకోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సమీకృత(ఇంటిగ్రేటెడ్) మార్కెట పనులు నేటికీ పూర్తికాకపోవడంపట్ల స్థానికంగా ప్రజలనుండి అసంతృప్తి వ్యక్తమవుతోంది.ప్రజల సౌకర్యార్థం వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ రెండింటిని ఒకేచోట ఏర్పాటు చేయడంవల్ల స్వచ్ఛతతోపాటు ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం 2కోట్ల రూపాయల వ్యయంతో స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో 62మడిగెల పనులను ప్రారంభించారు.ఏడాదికాలంగా పనులు పూర్తిగా నిలిచిపోవడంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ



పనుల పూర్తిపై నీలినీడలు కమ్ముకున్నాయి. చండూరు మున్సిపాలిటీకి వివిధ వాణిజ్య అవసరాల నిమిత్తం పరిసర గ్రామాలనుండి శుక్రవారం జరిగే సంతకు ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు.దీంతో సంతరోజు ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తయితే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలతోపాటు వ్యాపారస్తులు భావిస్తున్నారు.కాగా నిధుల కొరతతోనే మార్కెట్‌పనులు పూర్తి కావడంలేదని సమాచారం.ప్రారంభంలో 2కోట్ల రూపాయల నిధులు కేటాయించగా,మంజూరైన నిధులతో కాంట్రాక్టర్ అయినంతవరకు పనులు పూర్తి చేశారు.ప్రభుత్వం,అధికారులు పట్టించుకోకపోవడంతో పనులు ఆదిలోనే శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఏర్పడింది.అదనంగా నిధులు మంజూరైతేగానీ పనులు పూర్తయ్యే అవకాశంలేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణపనులు పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



దీనిపై చండూరు మున్సిపల్ ఏఈ నాగ దుర్గప్రసాద్‌ను వివరణ కోరగా,నిధుల కొరతతోనే పనులు ఆగాయని, ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకాగానే పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తామని తెలిపారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడుగా ఆంజనేయులు

*చింతపల్లి,13జూన్,(ప్రభాతవార్త):*

చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం,మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక కార్యక్రమం సంఘం అధ్యక్షుడు జిల్లా యాదగిరి అధ్యక్షతన శుక్రవారం మాల్ ఊరె యాదయ్యగార్డెన్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన వందనపు ఆంజనేయులును ఆర్యవైశ్యసంఘం చింతపల్లి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా మండల నూతనకమిటీని ఎన్నుకున్నారు.గోడుకొండ్ల వీటి నగర్‌కు చెందిన ఊరె సురేష్‌ను ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా కొరివి



యాదగిరి,ఉపాధ్యక్షుడుగా కొక్కొండ అరుణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు మాట్లాడుతూ నాపై నమ్మకుంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సంఘం సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘం అభివృద్ధికి పాటుపడతానని, రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్,నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ ముచ్చర్ల యాదగిరి,చింతపల్లి సాయిబాబా గుడి చైర్మన్ ధనుంజయ,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరె లక్ష్మణ్,మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్,చింతపల్లి మండల బిజెపిఅధ్యక్షుడు సముద్రాల నరేష్,దాచేపల్లి మధు,ప్రసాద్,ఉప్పల మోహన్, వికె.శ్రీను,నత్యనారాయణ,శ్రీను,వాన శ్రీనివాస్,బండారు సీతారాములు,మానాల శ్రీను,ఉప్పల రమేష్,మంచికంటి శంకర్,వేణు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సారాయి తయారీ అనుమానాస్పద వ్యక్తుల బైండోవర్



*మర్రిగూడ,13జూన్,(ప్రభాతవార్త):*

అక్రమ సారాయి తయారీ అనుమానాస్పద వ్యక్తులను మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఎదుట నాంపల్లి సర్కిల్ ఎక్సైజ్ అధికారులు శుక్రవారం బైండోవర్ చేశారు. మర్రిగూడ మండలం అజిలాపురం తండాకు చెందిన ముగ్గురు వ్యక్తులను అనుమానాస్పద కింద బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది నాగేశ్వర్‌రావు,జానీ,తదితరులు పాల్గొన్నారు.

## శివన్నగూడ లో అమ్మమాట అంగన్వాడీ బాట

*మర్రిగూడ,13జూన్,(ప్రభాతవార్త):*



శివన్నగూడ గ్రామం అంగన్వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు మూడు సంవత్సరాలు నిండిన చిన్నారుల ఇండ్లకు ర్యాలీగా వెళ్లి మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ పంపించాలని పూలబొకేతో ఆహ్వానిస్తూ తల్లిదండ్రులను కోరారు.కార్యక్రమంలో భాగంగా పోషణ వాటికను నిర్వహించినట్లు తెలిపారు.అలాగే అంగన్వాడీ సెంటర్‌లోని పిల్లలను పూలబొకేతో ఆహ్వానిస్తూ,చిన్నారులకు,తల్లులకు ఎగ్‌బిర్యానీ వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఎం.శ్రీతల,ఎస్.యశోద,గ్రామకార్యదర్శి లక్ష్మి,హెల్త్ సూపర్వైజర్ అమృత,ఆశ,అంగన్వాడీ టీచర్స్ విజయశ్రీ,సువర్ణ,అనసూయ,సెక్టార్ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## అమ్మమాట అంగన్వాడీ బాట

*చండూరు రూరల్,13జూన్,(ప్రభాతవార్త):*

మండల పరిధిలోని దోనిపాముల గ్రామంలోగల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అమ్మమాట అంగన్వాడీ బాట అనే కార్యక్రమం అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.చిన్నారులకు విద్యతోపాటు ఆటపాటలు,పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో యుపిఎస్ ఉపాధ్యాయులు సులోచన,ఝాన్సీ,అనిత,పంచాయతీ కార్యదర్శి అశోక్‌రెడ్డి,అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి,తారక,ఆయా సైదమ్మ,పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఏఎస్పీ మౌనిక ఆకస్మిక విచారణ



*మర్రిగూడ,13జూన్,(ప్రభాతవార్త):*

దేవరకొండ ఏఎస్పీ మౌనిక మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో శుక్రవారం ఆకస్మిక విచారణ చేశారు.శివన్నగూడెం గ్రామానికి చెందిన భేరి రాములు 2013లో తాను కొనుకున్న ఇంటిపై ఉన్న సమస్యను తగు విచారణ జరిపి న్యాయం చేకూర్చాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు.సదరు వ్యక్తి ఫిర్యాదుమేరకు ఏఎస్పీ గ్రామంలోని ఇంటి ఇరుగు పొరుగువారితో విచారణ నిర్వహించినట్లు తెలిసింది.ఈ ఇల్లు భేరి రాములుదేనని ఇరుగు పొరుగు ప్రజలు ఎస్పీతో విన్నవించినట్లు సమాచారం.అంతే కాకుండా గత 12,13 సంవత్సరాలుగా రాములు కుటుంబ సభ్యులతో ఇంట్లోనే ఉంటున్నాడని తెల్పి చెప్పినట్లు సమాచారం. సమస్యపై ఏఎస్పీ పూర్తి వివరాలు సేకరించినట్లు తెలిసింది.ఏదిఏమైనా ఆ ఇల్లు భేరి రాములుదేనని ప్రజలు ఎస్పీతో మూకుమ్మడిగా వివరించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి,బాధితుడు రాములు,ఇరుగు పొరుగు ప్రజలు పాల్గొన్నారు.




## రైతు భరోసా ధరఖాస్తుల స్వీకరణ

*చండూరు,13జూన్,(ప్రభాతవార్త):*

రైతు భరోసా పథకం వానాకాలం 2025లో కొత్తగా పట్టాలు పొందిన రైతులు జూన్ 20వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చని చండూరు మండల వ్యవసాయ అధికారిణి చంద్రిక పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు రైతు భరోసాకోసం ధరఖాస్తుఫారం, పట్టాపాస్‌బుక్, ఆధార్‌కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ డాక్యుమెంట్స్ సంబంధిత ఏఈవోలకు సమర్పించాలని అన్నారు.గతంలో డబ్బులు వచ్చినవారు జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తుల స్వీకరణ

*చింతపల్లి,13జూన్,(ప్రభాతవార్త):*

రైతు భరోసా పథకం వానాకాలం 2025లో కొత్త పట్టాలు పొందిన రైతులు జూన్ 20వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలప్రకారం రైతులు రైతుభరోసా కోసం ధరఖాస్తుఫారం,పట్టాదారు పాస్‌బుక్,ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ డాక్యుమెంట్స్ సంబంధిత ఏఈవోలకు సమర్పించాలన్నారు.గతంలో డబ్బులు వచ్చినవారు జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరంలేదన్నారు.అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ధరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం మండల వ్యవసాయ అధికారులకు,వ్యవసాయ విస్తరణ అధికారులకు నూతన ఫోన్‌నెంబర్లను కేటాయించినట్లు తెలిపారు.వివరాలు ఇలా....మండల వ్యవసాయ అధికారి శ్రావణకుమారి 8977751309, క్లస్టర్లవారిగా వ్యవసాయ విస్తరణ అధికారులు

గోడుకొండ్ల క్లస్టర్ మధు: 8977766036,
కుర్మేడు క్లస్టర్ నరసింహ: 8977766036,
మల్లారెడ్డిపల్లి క్లస్టర్ అనంతలక్ష్మి: 8977766037,
వింజమూరు క్లస్టర్ శ్రీలత: 8977766038,
చింతపల్లి క్లస్టర్ మౌనిక: 8977766039,
తీదేడు క్లస్టర్ ప్రియాంక: 8977766057 ఉన్నట్లు తెలిపారు.

## అమ్మమాట అంగన్వాడీ బాట

*గట్టుప్పల్,13జూన్,(ప్రభాతవార్త):*



గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్టు సిడిపివో లావణ్యకుమారి ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్త్రీ శిశుసంక్షేమ శాఖ అధికారిణి పిడి కృష్ణవేణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీకి పంపించాలని తెలిపారు.అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ప్రాజెక్టు సిడిపివో లావణ్యకుమారి,ఏసిడిపివో వెంకటమ్మ,సూపర్వైజర్ శిరీష,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్,టీచర్ స్వప్న, వివోఏ స్వరాజ్యం,రిజ్వాన,వివో అధ్యక్షురాలు మీరాబి,గ్రామ ప్రజలు రావుల ఎల్లప్ప, జి.మహేష్,అంగన్వాడీ టీచర్స్ వనజ,సంతోష,ఆయాలు లలిత,కవిత,గర్భిణీలు,బాలింతలు, తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల వికాసానికి అంగన్‌వాడీల్లో చేర్పించండి

**అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం**

**చిట్యాల రూరల్, జూన్ 13, ప్రభాతవార్త :** చిన్నారుల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సునీత, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, వట్టిమర్తి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా అంగన్వాడీలో చేరిన చిన్నారులచే అంగన్‌వాడీ టీచర్లు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, నాయకులు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. వట్టిమర్తిలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి,




ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీలో ఆటపాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. ప్రతిరోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతోపాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తున, బరువుతో ఉండేలా చూస్తారన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు, తల్లులకు ఎగ్ బిర్యానీ వడ్డించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరమేష్, హెచ్ఎం, ఉపాధ్యాయులు హేమలత, వెంకట్ రెడ్డి, జానకి అంగన్వాడీ టీచర్లు పి. లక్ష్మమ్మ, బి. జంగమ్మ, ఇందిర, కళమ్మ, ఏ. ఇందిర, బి. అరుణ, ఆయాలు కిష్టమ్మ, కవిత, తల్లులు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న కాండక్టర్

*చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త*



నల్గొండ నుండి భువనగిరి కి వెళుతున్న ఆర్టీసీ ఆర్డినరీ బస్సు గిళ్ 29 టిబి 3522 లో యల్లారెడ్డి గూడం నుండి చిట్యాలకు వస్తున్న ప్రయాణి కులు వారి హ్యాండ్ బ్యాగును మర్చిపోయారు. ప్రయాణికులు చిట్యాల కార్గో లో చెప్పడంతో కార్గో నిర్వాహకులు పాలిమేర దశరథ ఆ బస్సులోని కాండక్టరు జంగయ్యకు ఫోను చేయడం తో బ్యాగు వెతికి దగ్గర పెట్టుకొని రామన్న పేటలో ప్రయాణికులకు వారి హ్యాండ్ బ్యాగు అప్పగించారు. నిజాయితీగా హ్యాండ్ బ్యాగ్ ను అప్పగించిన కండక్టర్ జంగయ్యను పలువురు అభినందించారు.

# లైన్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

*.చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త*



లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ప్రమాణ స్వీకారం కార్యక్రమంను చిట్యాల లోని శ్రీ బాల లక్ష్మీ నృసింహస్వామి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గవర్నర్ ప్రభాకర్ రెడ్డి యారాల, మోహన్ రావు తీగల, అమరేందర్ రెడ్డి గోలి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహ, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, పాటి మాధవ రెడ్డి, వందిరి రమేష్, నాసా విద్యాసాగర్, వాస రామ్మోహన్, బుస్స శ్రీనివాస్, వనమా వెంకటేశ్వర్లు, రంగా వెంకటేశ్వర్లు, ఎల్ల రవికుమార్, ఏర్పుల పరమేష్, కోనేటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుండాల మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**కట్టంగూర్, జూన్ 13, ప్రభాతవార్త**



గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మల్లేష్ గౌడ్ తో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మల్లేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడు కొండలు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ మండల నాయకులు మేకల రమేష్, ముత్యాలమ్మ గూడెం మాజీ సర్పంచ్ శ్రీను, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాదూరి శిశుపాల్ రెడ్డి, నిమ్మన గోటి శివ, ప్రవీణ్ రెడ్డి, తండు సోములుగౌడ్, కుంచం సంపత్, బెల్లి లింగం యాదవ్, కత్తుల నాగయ్య, జాన్ రెడ్డి, గద్దపాటి యాదగిరి, గుండాల గిరి, కత్తుల నర్సింహ, ముసుకు శేఖర్, కటికం సైదులు రూపని వెంకటయ్య, నకిరేకల్ టౌన్ నాయకులు వెంకటాద్రి, గారికి శంకర్, చింత శీను, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా

**తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**చిట్యాల రూరల్, జూన్ 13, ప్రభాతవార్త :** కార్పొరేట్ వైద్యం పొందలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా అందిస్తుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది సంబంధిత బిల్లులతో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం నుండి ఎండి. జహంగీర్ కు రూ.60వేలు, వంతంగి నిర్మల కు రూ. 36,500, సుంకరి చొక్కయ్యకు రూ. 12వేలు మంజూరు కాగా శుక్రవారం అందుకు సంబంధించిన చెక్కులను చైర్మన్ లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్ నాయకులు జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, అనంతుల శంకర్, జనపాల రాము తదితరులు పాల్గొన్నారు.

# రక్తంతో రాసిన తెలంగాణ చరిత్రను తుడిచే ప్రయత్నం

**ఇది తెలంగాణ తల్లికి జరిగిన అవమానం**



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 13** పదవ తరగతి పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ ఉద్యమ చరిత్రను తొలగించిన రేవంత్ రెడ్డి సర్కార్ చర్యను తీవ్రంగా ఖండించారు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ బిఆర్ఎస్వీ నాయకుడు వాడపల్లి నవీన్. ఇది మామూలు తొలగింపు కాదని, తెలంగాణ ప్రజల మానసిక అస్తిత్వంపై జరుగుతున్న రాజకీయ దాడిగా భావిస్తున్నాం అని అన్నారు.ఇది తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రపై, ఉద్యమకారుల ప్రాణత్యాగాలపై చేసిన దుర్మార్గమైన కుట్ర అని తెలంగాణ సమాజం ఈ కుట్రను గమనిస్తుందని,తెలంగాణ కోసం వేలాదిమంది విద్యార్థులు ఉద్యమించారు,కన్నీటి బిందువులు, రక్తపు చుక్కలతో తెలంగాణ ఆవిర్భవించింది అలాంటి చారిత్రక సమరాన్ని కొత్త తరాలకూ తెలియకుండా నిషేధించడంలో రేవంత్ సర్కార్ కుట్ర బయట పడిందని,అది రాష్ట్రం పట్ల, జాతిపట్ల చేసిన ఘోర అపరాధం అని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఇది కొత్త కాదని, 60 ఏళ్ల పాలనలో తెలంగాణ ప్రజల హక్కులను ఎలా అణిచివేసిందో, ఇప్పుడు చరిత్రను కూడా తుడిచేసే కుట్రలోకి దిగింది అని తెలిపారు.ఈ నిర్ణయం తక్షణమే ఉపసంహరించాలని, లేకపోతే విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని, చరిత్రను తుడిచేసే నీచ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోమని ఎంజి యునివర్సిటీ బిఆర్ఎస్వీ నాయకులు హెచ్చరించారు. ఉద్యమాన్ని పాఠ్యాంశంగా తిరిగి చేర్చే వరకు పోరాడుతాం అని తెలిపారు. చరిత్రను తుడిచేందుకు పాలకులు ఎంత ప్రయత్నించినా అది ప్రజల హృదయంలో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.కానీ ఆ చరిత్ర పాఠ్యాంశంగా ఉండడం అవసరం భావితరాల కోసం బాధ్యతగల భవిష్యత్తు కోసం అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాలు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకుడువాడపల్లి నవీన్ స్పష్టం చేశారు.

# మంత్రి వాకిటి శ్రీహరికి ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్, ప్రభాతవార్త, జూన్ 13*



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిగా నకిరేకల్ కి వచ్చేసిన మంత్రి కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వేముల వీరేశంనకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కార్యక్రమం.. కుహజనైన తెలంగాణ రాష్ట్ర పశువర్ధక, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్.. ఈ కార్య క్రమంలో డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , నియోజకవర్గ ప్రజాపతినిదులు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్యమైన నాయకులు తదితరులు..

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ . ప్రభాతవార్త .జూన్ 13*



మాదిగ సామాజికవర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అడ్డూరి లక్ష్మణ్, ఆ సామాజికవర్గం ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు.

# మూసికి పెరిగిన వరద ప్రవాహం

*ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 13*



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం హైదరాబాద్ చుట్టుపక్కల భారీ వర్షాలు కురవడంతో ఎగువ నుంచి మూసి ప్రాజెక్టుకు వరద పెరిగింది, 92.24 క్యూసెక్కులు ప్రాజెక్టులోకి నీరు చేరుతుంది, ప్రాజెక్ట్ పూర్తి నీటి సామర్థ్యం 645 అడుగులు కాగా ప్రస్తుతం 640.85 అడుగులుగా ఉంది, మూసి నీటి విలువ సామర్థ్యం సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.41 టిఎంసిల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారి మధు తెలిపారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 13** ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కించుకుని ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర పశుసంవర్ధక శాఖామాత్యులు వాకిటి శ్రీహరిని మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమితులయిన మంత్రి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం గృహానికి వచ్చారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మల్లికార్జున్, గంగాధర్ తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.

# తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

**తిప్పర్తి జూన్ 13 ప్రభాత వార్త** తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని,సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అలాగే శిశుమరణాల సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. శుక్రవారం ఆమె తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ సి రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, హై రిస్క్ రిజిస్టర్ లను పరిశీలించారు. కాగా పి హెచ్ సి లో శుక్రవారం వరకు 40 ఎఎన్ సి లు అయినట్టు పీహెచ్ సి వైద్యాధికారి ఏం ప్రదీప్ బాబు జిల్లా కలెక్టర్ కు వివరించారు. సాధారణ ప్రసవాలపై జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్న సందర్భంలో పీహెచ్ సిలో గతనెల ఒక డెలివరీ చేయడం జరిగిందని డాక్టర్ తెలపగా, ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు .శిశు మరణాలు సంభవించ కుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగా మనం చేపట్టిన ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం సమావేశం మందిరం నిర్మాణ





పనులపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, మీటింగ్ హాల్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందని వైద్యాధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఆసుపత్రి సేవల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వైద్యాధికారి డాక్టర్ మమత, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తిప్పర్తికి నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల నిర్మాణానికై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థలాన్ని పరిశీలించారు .

# క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు పెంచాలి

### స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

**నల్గొండ . ప్రతినిధి. ప్రభాతవార్త జూన్ 13** శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన" జిల్లా టిబి ఫోరం" సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 26 నాటికి జిల్లాలో టి బి లేకుండా చూడాలని అన్నారు .ఇందులో భాగంగా టిబి పరీక్షలను వేగవంతం చేయడం, గుర్తించిన వారికి సరైన విధంగా చికిత్స అందించడం, గుర్తించిన ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలోసైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా టి బి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో క్షయ వ్యాధిని నియంత్రించడంలో స్వచ్ఛంద సంస్థలు పూర్తిగా సహకరించాలని కోరారు. టి బి నియంత్రణలో భాగంగాకేంద్ర ప్రభుత్వం టీబి సోకిన వారికి నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 10 మిలియన్ల మంది క్షయ వ్యాధికి గురవుతున్నారని, భారతదేశంలో 27 నుండి 29 లక్షలు, తెలంగాణలో 60 నుండి 70 వేల మంది, నల్గొండ జిల్లాలో మూడు వేల మంది నమోదవుతుందగా ఈ సంవత్సరం ఇది 2200 కు తగ్గిందని తెలిపారు. టి బి సోకిన వారిని త్వరగా గుర్తించడంతో పాటు ,సరైన విధంగా చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, టి బి సోకిన వ్యక్తుల కుటుంబాలకు పరీక్షలు నిర్వహిస్తున్నామని ,డిసెంబర్ 2025



నాటికి పూర్తిగా టి బి ని నిర్మూలించే దిశగా కృషి చేయడం జరుగుతున్నదని, గత నెల 26 నుండి టి బి నివారణ ప్రచారాన్ని తీవ్రతరం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇందులో భాగంగా 67 శిబిరాలను నిర్వహించి, 13 వేల మందికి పరీక్షలు నిర్వ హించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ వేణు గోపాల్ రెడ్డి, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, ఇంచార్జి జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, వరల్డ్ ఆరోగ్య సంస్థ ప్రతినిధి బ్లేస్సి ఎస్తర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,తదితరులు హాజరయ్యారు.

# మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

### ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్



**నల్గొండ టౌన్ జూన్ 13, ప్రభాతవార్త:** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండ పట్టణం పానగల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో శీని నాగేశ్వరరావుకు శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024లో పెంచాల్సిన వేతనాలు నేటికీ పెంచకుండా కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారని అన్నారు. రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్న మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు మాత్రం పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ప్రజలకు త్రాగునీరు అందించే కార్మికులకు ప్రతినెల వేతనాలు సక్రమంగా రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీస వేతనం చట్టాలు అమలు చేయకుండా మిషన్ భగీరథ కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల వేతనాలు వెంటనే పెంచి 2024 నుంచి ఏరియర్స్ తో సహా కలిపి చెల్లించాలని కోరారు. ఏజెన్సీలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసే వేతనాలు పెంచాలని, వేతనాలు పెంచకపోతే పోరాటం చేయాల్సి వస్తుందని పల్ల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేవస్ రెడ్డి, మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి జానీ, ఏ. సైదులు, టి. సత్యనారాయణ, ఎం. రామకృష్ణ,ఎస్.మహేష్, పి. రాజు, వై. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి వెంకయ్య భౌతిక దేహాన్ని నివాళులర్పించిన కంచర్ల భూపాల్ రెడ్డి

*తిప్పర్తి జూన్ 13 ప్రభాతవార్త*

నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తిప్పర్తి మండలం రాయిని గూడెం లో మాజీ ఎంపీటీసీ వనపర్తి సైదులు తండ్రిగారైన వనపర్తి వెంకయ్య . మరణించడంతో వారి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించి.. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కందుల లక్ష్మయ్య, వనపర్తి జ్యోతి,వనపర్తి నాగేశ్వరరావు, రాయిని గూడెం మాజీ సర్పంచ్ మైనం నాగయ్య, జిల్లా నాయకులు మెడిశెట్టి యాదయ్య, రాజుపేట మాజీ సర్పంచ్ పురుషోత్తం , నామిరెడ్డి వెంకటరెడ్డి,తదితరులు వెంటఉన్నారు.



## నల్లగొండ




# రైతు భరోసా కోసం నూతన దరఖాస్తులు స్వీకరణ

### ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్



**నల్గొండ రూరల్ మండలం జూన్ 13, ప్రభాతవార్త:** నల్గొండ మండలం పానగల్ క్లస్టర్ రైతు వేదిక భవనంలో రైతు భరోసా కోసం మండల ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్ రైతుల నుంచి నూతన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పానగల్లు క్లస్టర్ రైతు వేదిక భవనం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు నూతనంగా పట్టాదార్ పాసు బుక్ పొందిన వారు రైతు భరోసా కోసం దరఖాస్తులు అందజేయాలన్నారు. నూతన పట్టాదారు పాసు బుక్, ఫోన్ నెంబర్ కు లింక్ ఉన్న ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను రైతు భరోసా అప్లికేషన్ కు జత చేసి పానగల్ క్లస్టర్ రైతు వేదిక భవనంలో అందజేయాలని కోరారు.

# జి .చెన్నారం గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో అశోక్ రెడ్డి



**నల్గొండ రూరల్ మండలం జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను నల్గొండ మండలం జి చెన్నారం గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులకు ముఖ్య అతిథిగా నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా భూ సమస్యల పరిష్కారం కోసం నిరీక్షిస్తున్న రైతులకు భూ భారతి రెవెన్యూ చట్టం 2025 దోహదపడుతుందని భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆజం ఖాన్, ఆర్ఐ గౌస్ బాబా, మాజీ సర్పంచ్ ఉప్పునూతలవెంకన్న యాదవ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి లో ఉత్తమ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



**డిండి, జూన్ 13, ప్రభాతవార్త** డిండి మండలం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో శుక్రవారం డిండి మండల స్థాయిలో పదవతరగతి ఫలితాలలో ఉత్తమ కనబర్చిన విద్యార్థులకు కొర్ర రమేష్ నాయక్ నగదు బహుమతి ప్రదానం చేశారు. మండలంలో ప్రథమ స్థానంలో ఆర్.ఘనకీర్తి, ద్వితీయ స్థానం ఫాతీమా, సంధ్య, మేఘన, విద్యార్థులకు సన్మానం చేశారు. అనంతరం ఆదర్శ పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు పాపిరెడ్డి, బాలరాజు, కొర్ర రమేష్ సుధాకర్,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా అందుబాటులో లేని మూడు నెలల రేషన్ బియ్యం

**ఆలేరు గిడ్డంగి పరిధిలో నాలుగు మండలాల్లో ఎదురుచూస్తున్న వినియోగదారులు**

*ఆలేరు జూన్ 13 ప్రభాతవార్త*

మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేసే ప్రక్రియ ఆలేరు గిడ్డంగి పరిధిలోని నాలుగు మండలాల్లో సక్రమంగా కొనసాగడం లేదు. గత మూడు రోజులుగా రేషన్ షాపులలో బియ్యం లేకపోవడంతో వినియోగదారులు నిత్యం వచ్చి వెళుతున్నారు. ప్రతి రేషన్ షాప్ కు మూడు నెలల రేషన్ బియ్యం ఇస్తున్నామని చెప్పిన ప్రభుత్వం అమలు చేయలేకపోయింది. ఆలేరు గిడ్డంగి పరిధిలోని నాలుగు మండలాలు ఆలేరు, మోటకొండూరు, రాజాపేట, యాదగిరిగుట్ట ల పరిధిలోని 101 రేషన్



దుకాణాలకు 25వేల 284. 33 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 18,000 క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇంకా 7,000 క్వింటాళ్ల బియ్యం రావాల్సి ఉందని జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని గిడ్డంగి నిర్వాహకులు చెబుతున్నారు. రోజు 12 రేషన్ షాపుల కు బియ్యం సరఫరా చేస్తున్నట్లు వినియోగదారులు గమనించాలని వారు కోరారు. కాగా ఈనెల 30వ తేదీ వరకు రేషన్ తీసుకెళ్లేందుకు గడువు ఉందని అధికారులు చెప్పడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని గ్రామాలలో రేషన్ డీలర్లు వినియోగదారుల నుండి అవమానాలు ఎదుర్కొంటున్నారు. పలు కారణాలవల్ల ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న వినియోగదారులు మూడు నెలల రేషన్ బియ్యం కోసం పనులన్నీ వదులుకొని గ్రామాల్లోని ఉండిపోయే పరిస్థితి నెలకొనడంతో విమర్శలు ఎదుర్కొంటున్నారు. వెంటనే మూడు నెలల రేషన్ బియ్యం ఆయా రేషన్ షాపులకు సరఫరా చేస్తే పథకం లక్ష్యం నెరవేరుతుంది.

# సొంతింటి కల నెరవేరని పెద వికలాంగురాలు

*.ఆలేరు జూన్ 13 ప్రభాతవార్త*



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన గౌరగండ్ల ప్రమీల భర్త (లే) కిష్టయ్య అనే మహిళ సొంత ఇల్లు లేకపోవడంతో 18 ఏళ్లుగా ఒక పెంకుటింట్లో కిరాయికి ఉండగా ఆ ఇల్లు కూలిపోవడంతో గ్రామంలోని ఎస్సి కమ్యూనిటీ భవనంలో ప్రస్తుతం 2 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రమీల దరఖాస్తును సంబంధించిన అధికారుల నిర్లక్ష్యంతో ధోరణితో ఆన్లైన్ లో కనిపించడం లేదని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్ చూపిస్తుందని ఆలేరు ఎంపీడీఓ చెప్తున్నారు. గౌరగల్ల ప్రమీల కి చెవులువినపడవు, మాటలు రావు కనీసం వికలంగురాలుగా కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చెయ్యకుండా అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు. గౌరగల్ల ప్రమీలకి భర్త చనిపోగా ప్రమీలకు, ఇంటర్మీడియట్ చదువుతున్న కొడుకు ఉన్నాడు. తను వికలాంగ పించన్, కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యిందని వెరిఫికేషన్ చేసిన తర్వాత ఇప్పుడు ఆన్లైన్ లో కనపడటం లేదని అంటున్నారు. సంబంధించిన అధికారుల నిర్లక్ష్యంతోనే ఆమెకి ఇళ్లు మంజూరు కాలేదనీ, పై అధికారులు స్పందించి ప్రమీలకి ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేసి ఆమెను ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం: జిల్లా అదనపు కలెక్టర్




*ఆలేరు జూన్ 13 ప్రభాతవార్త*

భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అదన పు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్య ఏదైనా ఉంటే గ్రామంలోకి వచ్చిన అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని రెవెన్యూ సదస్సులో మీరు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా మని తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ చేసి పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటి ని వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వి. ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఆర్ ఐ పూర్ణ చందర్, భద్రయ్య, మాజి సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు, చౌడబోయిన శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి దున్న కుండా ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్ కు విన్నపం

*రాజాపేట జూన్ 13 ప్రభాతవార్త*

రాజాపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని 6 ఎకరాల 20 గుంటల భూమి విషయం కోర్టులో కేసు ఉన్నందున భూమి దున్న కుండా ఆదేశాలు జారీ చేయాలని గంగుల పాపిరెడ్డి జిల్లా కలెక్టర్ ను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆయన రాజపేట లో విలేకరులకు వివరాలు చెప్పారు. పలు సర్వే నెంబర్లలో 6 ఎకరాల 20 గుంటల భూమి తన తల్లి యొక్క తండ్రి చిలువేరు నారాయణరెడ్డి నుండి తల్లికి వారసత్వంగా సంక్రమించిందని వివరించారు. అట్టి భూమిని చిలువేరు యాకూబ్ రెడ్డి, చిలువేరు విజయ, చిలువేరు రాజశేఖర్ రెడ్డి లు అధికారులకు తప్పుడు ధృవపత్రాలు చూపించి మోసపూరితంగా రెవెన్యూ రికార్డుల్లో వారి పేర్లను అక్రమంగా నమోదు చేసుకున్నారని ఆరోపించారు. అట్టి విషయంపై రెవెన్యూ డివిజన్ మెజిస్ట్రేట్, రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ భువనగిరి, కోర్టులో తాను అప్పీలు చేసుకున్నట్లు పూర్వపరాలు విచారించిన కోర్టు తహసిల్దార్ ప్రొసీడింగ్ ఉత్తర్వులపై స్టే విధిస్తూ తన పక్షాన ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా ఆలేరు కోర్టులో కేసు నమోదై పెయింటింగ్ లో ఉందని వివరించారు. అట్టి భూమి విషయంపై రెవెన్యూ డివిజన్ మెజిస్ట్రేట్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఆలేరు కోర్టులో స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ కేసులు పెండింగ్ లో ఉన్నప్పటికీ చిలువేరు యాకోబు రెడ్డి, చిలువేరు విజయ, చిలువేరు రాజశేఖర్ రెడ్డిలు భూమిని అక్రమంగా దున్నుతున్నారని ఉత్తర్వులను పట్టించుకోవడంలేదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు ఈ విషయంపై వెంటనే స్పందించి భూమిని దున్నకుండా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ను ఫిర్యాదు ద్వారా కోరినట్లు చెప్పారు.

# టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఈడుపుగంటికి సన్మానం



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 13, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, పాలకమండలి ఆధ్వర్యం లో ఇటీవల టిపిసిసి ప్రధాన కార్యద ర్శి గా నియమించ బడి న బూరుగడ్డ మాజీ పిఎసిఎస్ చైర్మన్, మాజీ డీసీసీ బీ డైరెక్టర్ ఈడ్పుగంటి సుబ్బారావు ని పూల మాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, టి శ్రీనివాస రావు ఎం.వెంకన్న, లచ్చు మల్ల నాగేశ్వరావు, జి. కొండారెడ్డి, జానకి రాములు, కోటయ్య రాయసల్, చక్కెర వెంకటరెడ్డి రామచంద్రయ్య, టిపిసిసి అధికార ప్రతినిధి, డిసిసిబి డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, హుజుర్నగర్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనా రాయణ , మచ్చ వెంకటేశ్వర్లు, మండల పార్టీ జనరల్ సెక్రటరీ యర గాని గోపి, సోమగాని నాగరాజు, సోమగాని మట్టపల్లి, సోమగాని నరేష్, గూడెపు వెంకట నారాయణ, శాసనాల నాగసైదులు, బారు వెంకటేశ్వర్ల రావు, షేక్. అజమ తుల్లా, పసుపులేటి జోగేశ్వర రావు, ఆదినారాయణ, షేక్. జానిమియా, గల్లానాగయ్య మల్లేష్, పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలు పరిష్కారం

*మునగాల జూన్ 13 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈనెల 17 వ తేదీ వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. భూ రికార్డుల్లో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్టిషన్ లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరిస్తారన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందన్నారు. తొలుత రెవెన్యూఅధికారులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఆర్ ఐ రామారావు, కార్యదర్శి అక్షిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



*మోటకొండూర్ జూన్ 13 ప్రభాత వార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా, విద్యార్థులకు, ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ , మధ్యాహ్న భోజనంలో రుచికరమైన పౌష్టికాహారాన్ని కంప్యూటర్లతో విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ అన్నారు మండల పరిధిలోని కాటపల్లి గ్రామంలో ఎం పీ పీ ఎస్ పాఠశాల లో 202526 విద్యా సంవత్సరం బడిబాట కార్యక్ర మంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు ఈ విద్యా సంవత్సరం నూతనంగా జాయిన్ అయిన 12 మంది ఒకటవ తరగతి విద్యార్థు లకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా ప్రతినెలా నిర్వహించి పి టి ఎం కి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు విద్యార్థుల తల్లిదండ్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రీ.రఘురామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయులు శంకర్, శాంత కుమారి, సి ఆర్ పి నరేందర్, మాజీ సర్పంచ్ మంత్రి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

*తుర్కపల్లి, జూన్ 13 ప్రభాతవార్త*



భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జి. దేశ్యా నాయక్ అన్నారు. శుక్రవారం వేల్పుపల్లి, ధర్మారం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు




# ప్రభుత్వం పాఠశాలల్లోనే గుణాత్మక విద్య లభిస్తుంది

త్రిపురారం. 13ప్రభాతవార్త

విద్యాహక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విద్యను పొందవచ్చుని, అందుకొరకు ప్రజా భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమంలా ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి నాణ్యమైన, గుణాత్మక విద్యను పొందవచ్చుని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. ఆచార్య జయశంకర్ బాడీ బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. మాటూర్ ప్రాథమికో న్నత పాఠశాలలో జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలతోపాటు, మధ్యాహ్న భోజన పథకం ఏకరూప దుస్తుల పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లల్ని చదివించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలో జీరో నమోదు పాఠశాలలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో గ్రామ సభల ద్వారా అన్ని వర్గాల ప్రజల సహకారంతో ప్రీ స్కూలు పిల్లలతో పాటు అన్ని తరగతులలో విద్యార్థులు చేర్చేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా గిరిజన ప్రాంత విద్యార్థుల నమోదు బోలో భాగంగా మండలంలోని కుంకుడు చెట్టు



ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు సౌకర్యాలను అందిస్తున్న ఆంగ్ల మాధ్యమ విద్యను వివరించి పరిసర గ్రామాలల్లోని పిల్లలెవరు ప్రైవేటు పాఠశాలల కు వెళ్ల కుండా ఉం టే విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపులో తమదే బాధ్యతని ఉపాధ్యాయ హామీతో వారందరూ ప్రైవేటు పాఠశాలకు వెళ్లకుండా చూస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు వాసు, పండరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య -ప్రధానోపాధ్యాయులు భాష్యానాయక్

మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు లభిస్తుందని, పోటీ పరీక్షలో మంచి ర్యాంక్‌లు సాధించి ఉన్నతస్థాయికి ఎంతోమంది విద్యార్థులు ఎదిగారని స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాష్యానాయక్ అన్నారు. శుక్రవారం బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు,విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ నిరుపేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రైవేట్ పాఠశాలలో కష్టపడి సంపాదించిన సొమ్మును తమ పిల్లల చదువుల పేరుతో నాశనం చేసుకోకుండా నాణ్యమైన, అహ్లాదకరమైన వాతావరణంలో బోధించే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలనుచదివించి తమ డబ్బులను అదా చేసుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, వడ్డగాని జానయ్యగౌడ్‌లుమాట్లాడుతూ తమ పాఠశాలలో సుశిక్షతులైన పదిమంది ఉపాధ్యాయులు ఉన్నారని, కంప్యూటర్ విద్యను అందించనున్నామని,ప్రాజెక్టర్ ద్వారా బోధనం అవకాశం ఉందని, పోటీ పరీక్షలకు తామే శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ఏడాది తమ వద్ద చదివినవీసం కిరణ్‌తేజ్ గురుకుల పోటీ పరీక్షలలో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరా, అదిలక్ష్మి, ఉషారాణి, యుగంధర్, ఉమామహేశ్వరి,సిబ్బంది భూలక్ష్మి, వాసు, మదారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులుబెద్ధూరి వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో అయన త్వరగా కోలుకోవాలని శుక్రవారం గ్రామానికి చెందినపార్టీ కార్యకర్తలు స్థానిక కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 101 కొబ్బరికాయలుకొట్టి అయన అరోగ్యం త్వరగా కుదటపడి కోలుకొని ప్రజల మధ్య తిరుగుతూ ప్రజాసేవను కొనసాగించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి,సజ్జల చిన్నగోపిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు సజ్జల అనంతరెడ్డి, కొత్త రవియాదవ్, నాయకులు రెమడాల సత్యం, నాయకులు మేకల రాంబాబు, మచ్చా వెంకన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి గడ్డం వివేక్ ను కలిసిన జోసెఫ్ మోర్య

మిర్యాలగూడ. జూన్ 13 ప్రభాతవార్త:



మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఇటీవల నూతన మంత్రి వర్గంలో స్థానం పొందిన కార్మిక, ఉపాధి, న్యాయ, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని జాతీయ మాల మహా రాష్ట్ర సామాజిక మాధ్యమ ప్రచార ప్రతినిధి నా గాటి జోసెఫ్ మోర్య శుక్రవారం కలిశారు. పట్టణానికి చెందిన ఆయన మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు సముచిత స్థానం కల్పిస్తుందన్నందుకు నిదర్శనమే వివేక్ కు మంత్రి పదవి ఇవ్వడ మ న్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

-శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి,

మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త



ప్రైవేట్ అసుపత్రులు లాభాపేక్షన లేకుండా వ్యాపార దృక్పదాన్ని వీడనాడి సామాజిక సేవే లక్ష్యంగాపేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలందించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రైవేట్ లోటస్ హాస్పిటల్‌ను రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కమిటి సభ్యులు మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌లతో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత అధునీక సమాజంలోఅత్యాధునిక వైద్య సదుపాయాల కల్పనతో అనుభజ్ఞులైన వైద్యులతో నిర్వహిస్తున్న తక్కువ వైద్య ఖర్చులతో మెరుగైన సేవలందించాలని నిర్వాహకులు కొండా రాంబాబుయాదవ్‌ను కోరారు. ఈ సందర్భంగా వారిని పూలమాలలు, ఔశాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ కేసా రవి,ప్రాజెక్ట్ అఫీసర్ అరుంధతి, డాక్టర్లు సంజయ్‌కుమార్, జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, దీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి, నాయకులు గోదాల జానకీరామ్‌రెడ్డి, పొదిల వెంకన్నయాదవ్, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, చేగొండి కృష్ణయాదవ్, పాతూరి శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లగూడెం ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

మాడుగులపల్లి, జూన్ 13ప్రభాతవార్త




మండలంలోని, చర్లగూడెం ప్రాథమిక పాఠశాలలో,202526 విద్యాసంవత్సరం జూన్ నెలలో బడులు ప్రారంభం కాగా,శుక్రవారం నాడు పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నిరంజన్ రెడ్డి. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మమత, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎమ్ సి ) మాజీ చైర్మన్ మారయ్య, గ్రామస్థులు సాలయ్య, రాజయ్య, మంగయ్య తదితరులున్నారు.

## రైతు భరోసా ఫథకానికిజూన్ 20 చివరి గడువు

### మండల వ్యవసాయ అధికారి శివరాం కుమార్

మాడుగులపల్లి, జూన్ 13ప్రభాత వార్త



రైతులు, ఈ ఏడాది వానకాలం పంట, రైతు భరోసాపథకం కొరకు, 05 జూన్ 2025 తారీకులోవు,భూమిపాసువుస్తకం పొందిన రైతులు, రైతు ఆధార్ కార్డు, రైతు భూమి పాస్ పుస్తకం, రైతు బ్యాంక్ పాసుపుస్తకం, లను తీసుకొని మండల వ్యవసాయ కార్యాలయం లో, జూన్ 20 వ తారీకులోపలఅందచేయాలనీ, మండల వ్యవసాయ అధికారి ఎమ్ శివరాం కుమార్ పత్రికా సమావేశంలోతెలిపారు.

## యూనివర్సిటీ టాపర్ ప్రవీణ్ కుమార్.

త్రిపురారం.ప్రభాతవార్త:

మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన డాక్టర్ వి. ప్రవీణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్లోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతిలో నిర్వహించిన ఎం సి హెచ్ యూరాలజీ విభాగంలో 78 శాతం మార్కులతో యూనివర్సిటీ టాప్ ర్యాంకు సాధించారు. అందుకు గుర్తింపుగా జార్జినీయాలో ఈనెల 11న నిర్వహించిన 13వ కో న్వికే షన్లో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ గా పీజీ విభాగంలో ఎంపిక కావడంతో పాటు అంతర్గత పరీక్షల్లో అత్యధిక మార్కుల టాప్ స్కోరర్ గా నిలిచిన ఆయనకు రెండు బంగారు పత కాలు లభించడం పట్ల గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు. దీంతో ఆయన సాధించిన ఈ ఘనత యువతకు ప్రేరణ అన్నారు. అభ్యాసం, సమర్థమైన మార్గదర్శనం, కుటుంబ సభ్యుల సహకారంతో ఈ స్థాయికి చేరుకున్నట్లు విజేత ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# వ్యవసాయ మార్కెట్ కమిటీ బడ్జెట్, పలు తీర్మానాల ఆమోదం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 13, ప్రభాత వార్త : హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ 2025 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ మే నెలకు సంబంధించిన ఆదాయ వ్యయాల బడ్జెట్ ను శుక్రవారం పాలకవర్గం ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహించి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సంబంధించి ప్రతి పాదన లను ఆమోదం తెలపడం జరిగిందని అలాగే మార్కెట్ కమిటీ పరిధిలోని చింతలపాలెం, మేళ్లచెరువు మండల కేంద్రాల్లో సబ్ మార్కెట్ యార్డు కొరకు 3 లేదా 5 ఎకరాల ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం



కేటాయించాలని తహసీల్దార్ లకు ప్రతిపాదనలు పంపించాలని తీర్మానించామని అన్నారు. అలాగే ఈ రెండు చోట్ల కొత్త గోదాంలో నిర్మించాలని ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే మఠంపల్లి సబ్ మార్కెట్లో నిరుప యోగంగా ఉన్న వే బ్రిడ్జి ను వినియోగంలోకి తీసుకు రావాలని తీర్మానాలు చేసినట్టు తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయ అధికారి కార్యాలయాలకు మార్కెట్ యార్డ్ లో స్థలం ఇచ్చేందుకు చర్చించి తీర్మానిం చారు. ఈ సమావేశంలో సభ్యులు బత్తుల సైదిరెడ్డి, తోడేటి శ్రీనివాసరా వు, నాగుల్ మీరా, మోదాల వెంకన్న, నందిపాటి కోటయ్య, లచ్చుమల్ల నాగేశ్వరరావు, భూక్య రాయనల్, చక్కెర వెంకటరెడ్డి, జువ్వాజి రామచంద్రయ్య, గజ్జల కొండారెడ్డి, నట్టె జానకి రాములు, జిల్లా మార్కెటింగ్ అధికారి కే ఎన్ శర్మ, సహాయ సంచాలకులు ఆర్ రవి, మార్కెట్ ఉన్నత శాఖ కార్యదర్శి ఎస్ రఘుపతి రెడ్డి, ఎం ఏ గని, తదితరులు పాల్గొన్నారు




## రైతుల శ్రేయస్సేకాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



హుజూర్‌నగర్ రూరల్,జూన్13,ప్రభాతవార్త: రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు.రైతులు పండించిన ధాన్యం సులువుగా మార్కెట్,రైస్ మిల్లులకు తరలించేందుకు బూరుగడ్డ నుండి హుజూర్‌నగర్ వరకు ఇటీవల చేపట్టిన రోడ్డు పనులను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు పనిచేస్తుందని చెప్పారు.త్వరలో నల్లచెరువు వాగు మీద బ్రిడ్జినిర్మాణం కూడా పూర్తి అవుతుంద ని రైతులు గ్రామస్తులు రాకపోకలు కొనసాగించవచ్చని తెలిపారు.ఇంకా గ్రామంలో మిగిలి ఉన్న రోడ్డు పనులను మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకు వెళ్లి పూర్తి చేసేందుకు తమ వంతుగా కృషి చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.పనుల పరిశీలనలో గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు .

## క్షయ నివారణ పై అవగాహన శిబిరం

గరిడేపల్లి,జూన్ 13, ప్రభాతవార్త:



క్షయ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పీహెచ్ సీ వైద్యాధికారి వి.నరేష్ అన్నారు.శుక్రవారం గరిడేపల్లి మండలం లచ్చతండా గ్రామంలో క్షయ నివారణ పై అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు,ఆకలి మందగించడం,బరువు తగ్గిపోవడం,రాత్రిపూట జ్వరం రావడం,దగ్గినప్పుడు రక్తం పడడం ఇటువంటి లక్షణాలు ఉన్నవారు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారుతప్పకుండా తెమడ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. ముందస్తుగా వ్యాధిని గుర్తించి ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధి తగ్గిపోతుందని లేకపోతే ప్రాణాంతకం అవుతుందని అన్నారు. లక్షణాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వీరికి ఉచితంగా ఆరు నెలల పాటు మందులు ఇచ్చి పోషకాహార కిట్టును కూడా అందజేస్తామన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి న్నారు.డెంగ్యూ,మలేరియా, చికెన్ గునియా,మెదడువాపు, ఫైలేరియా వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు.ఫ్రైడే డ్రైడే పాటించి ఇంటి చుట్టుపక్కల మురికి నీటి ఆవాసాలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్,ఎంఎల్ హెచ్ పి అశోక్ ఎల్ టి ఉపేందర్,పంచాయతీ కార్యదర్శి సుధాకర్,ఏఎన్ఎం సైదమ్మ,ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్ టౌన్, జూన్ 13, ప్రభాతవార్త. హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ అడ్డ రోడ్డు సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షు లు ముల్లపల్లి రాంబాబు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు నగేష్ రాథోడ్, టీఆర్ఎస్ కె.వి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చి పాల ఉపేందర్, మాజీ సర్పంచ్ బాణా వత్ వెంకటేశ్వర్లు,శీలం వెంకీ, కర్నె నాగరాజు, వెంకీ,గోబ్బి రాము, మెరిగ సాయి, హన్ను బాయ్, నాగ రాజు యాదవ్, కస్తాల రామకృష్ణ, వెంకటే శ్వరావు, నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ప్రధాన లక్ష్యం



.. నేరేడుచర్ల జూన్ 13 ప్రభాతవార్త ఇంటర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ప్రధాన లక్ష్యమని ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ జిల్లా ప్రత్యేక అధికారి చకిలం హేమచందర్ అన్నారు, ఆయన శుక్రవారం నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన సందర్భంగా మాట్లాడుతు విద్యార్థుల నమోదును పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈ విద్య సంవత్సరం 150 మంది విద్యార్థులను చేర్పించే లక్ష్యంగా పెట్టుకొనిప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ మద్దిమడుగు సైదులు అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్, నరేందర్,ప్రణతి,, సునీత, అంజయ్య, నరసింహా చారి ,గణేష్, ప్రసాదు, వీరు నాయక్, వెన్నెల, అపర్ణ, గ్రంథాలయ సిబ్బంది జానకి రామ్ రెడ్డి సిబ్బంది అన్వేష్,సుశాంత్

## వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో గరకు స్తంభం ఏర్పాటు



నేరేడుచర్ల జూన్ 13 ప్రభాతవార్త వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఉదయాస్తమాన సేవలో భాగంగా నేరేడుచర్ల శివాలయంలో గోవుకు అవసరమైన గరుకు స్తంభాన్నిసంప్రదాయ సిద్ధంగా వేదమంత్రాలు తో ఏర్పాటు చేశారుఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో గరకు స్థంభాన్ని ప్రత్యేకంగా అలంకరించి సంప్రదాసిద్ధంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు చేశారు,ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి డిస్టిక్ ఇంచార్జ్ లు కందిబండ శ్రీనివాస్, కందిబండ వాసంతి, కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావు, వాసవి. వనిత క్లబ్ లుఅధ్యక్షులు ఐతా సుమంత్, గరిణెజ్యోతి, ప్రధాన కార్యదర్శి గరినే వాసు చెరుకు కవిత, కోశాధికారులు చెరుకు రాము.ఊర్మిళ, మాజీ అధ్యక్షులు నటరాజ్, గోళ్ళ సుధాకర్, తడకమళ్ళ స్వామి , జూలూరి అశోక్ తాళ్లూరి శ్రీనివాస్ వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## పారిశుద్ధ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నేరేడుచర్ల జూన్ 13 ప్రభాతవార్త



పారిశుద్ధ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి కోరారు, 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 12వ రోజు శుక్రవారం 3,11వ వార్డులలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల ప్రారంభ సమయంలో పరిశుభ్రత పాటించకపోతే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు వీధులను గృహ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు, వందరోజుల ప్రణాళికను ఈ నెల రెండు నుండి అక్టోబర్ 10 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు, తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం మరియు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు , సమ భావన సంఘాలు ఏర్పాటు కు విధి వ్యాపారుల సిఐజి గ్రూపులో ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిని క్లోరిన్ టెస్టులు చేశారు. ఈకార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్యులు సంఘటితంగా ఉండాలి.

కోదాడ, జూన్ 13, ప్రభాతవార్త: ఆర్య వైశ్యులు సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 15న జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గం పట్టణంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం వైశ్య సంఘ నాయ కులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా ఉండే ఆర్య వైశ్యులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఇతర రంగాలపరంగా ముందుండాలన్నారు.జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం 15న స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నందున జిల్లా పరిధిలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మా శెట్టి అనంత రాములు, ఇరుకుల్ల చెన్నకేశవరావు, ఇమ్మడి రమేష్, ఒరుగంటి ప్రభాకర్, నూనె నాగన్న ,గాదంశెట్టి శ్రీనివాసరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి, గుడి గుంట్ల సాయి, బచ్చు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ల్యాప్ టాప్ బహుకరణ




తుర్కపల్లి ,జూన్ 13 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన పేద విద్యార్థి పోగుల మైథిలికి బాలాజీ బ్లూ అగ్రి గ్రేడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోలా ఆంజనేయులు 65 వేల రూపాయల విలువగల ల్యాప్ టాప్ ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ కింద నిరుపేద విద్యార్థికి లాప్టాప్ ను అందజేసినట్లు తెలిపారు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు మైథిలిని ఆదర్శంగా తీసుకొని చదువుకోవాలని ,పేద విద్యార్థులకు అందుబాటులో ఉండి సహకరిస్తానని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు, ఏడు తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తాత్కాలికంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా గదులను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బలమని మాట్లాడుతూ పాఠశాలలో తాత్కాలిక తరగతి గదులు నిర్మిస్తామని అనడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌమ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎండి. హసీనా నహీం, వేణుగోపాల్, వీర జంగారెడ్డి, విజయ, పోరెడ్డి కవిత, హమీర్, సి ఆర్ పి శారద, గ్రామస్తులు పోగుల నర్సింలు, మెరుగు సతీష్, పలుగుల శ్రీనివాస్, సింగం వెంకటేశం, శివరాత్రి జహంగీర్, దుదుక శ్రీశైలం ,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు

# జీవన నైపుణ్యాలు పెంపొందించే విద్యా సమాజానికి అవసరం



రాజాపేట, జూన్ 13 ప్రభాతవార్త

జీవన నైపుణ్యాలు పెంపొందించే విద్య సమాజానికి అవసరమని ప్రభుత్వ పాఠశాలలోనే ఈ చదువు దొరుకుతుందని రాజపేట మండలం సంఘ బంధాల మహిళా సమైక్య అధ్యక్షులు మేకలత అన్నారు. శుక్రవారం నమిల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమములో ఆమె పాల్గొని మాట్లాడారు.. ముఖ్యఅతిథిగా హాజరై మేకలత పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ,నైతిక విలువలు గల సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ఒక్కరూ బాధ్యతగా మసులుకోవాలన్నారు. మానవతా విలువలు సత్సంబంధాలు పెంపొందించి విలువైన జీవితాన్ని సమయమంతో విచక్షణతో సమతుల్యత పాటించాలన్నారు. దురాశ దోపిడీ విడనాడాలన్నారు. త్యాగబుద్ధి కలిగి పర్యావరణ పరిరక్షణ చేయాలన్నారు. అంతరం నెమిల గ్రామంలో విద్యార్థులతో చదువు ఆవశ్యకత చాటిచెప్పే నినాదాలతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత తో నూతన శకానికి నాంది అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రమణకుమారి ఎస్ఎంసి అధ్యక్షురాలు గుజ్జలక్ష్మి అంగన్వాడీ టీచర్లు పద్మ శోభ ఉపాధ్యాయులు మమత భార్గవి , వివోఏ రాములు పాల్గొన్నారు.

## సకాలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి



రాజాపేట జూన్ 13 ప్రభాతవార్త

స్తకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని డిపిఓ సునంద అన్నారు. శుక్రవారం బసంతాపూర్, రాజాపేట,రేణికుంట గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకొనుటకు భూమి పూజ చేసి మార్కింగ్ చేయించి పనులు ప్రారం భించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా పంచాయతీ అధికారి సునంద , రాజాపేట మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవేణి, మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్ సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్,నమిల కేదారి గౌడ్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐదేని నవీన్ కుమార్,రేగు సిద్ధులు కాసోజు బ్రహ్మం,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నమిలలో అమ్మ మాట అంగన్వాడి బా ట

రాజాపేట జూన్ 13 ప్రభాతవార్త

మండలం నమిల లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు.వ అంగన్వాడీ కేంద్రంలో ఉదయం 9 గంటలకు బడి గంటను మోగించాలని, ప్రతి సెంటర్లో అంగన్వాడి చిన్నారులకు ఎగ్ బిర్యానీ వండాలని, ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులందరినీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని, మూడు సంవత్సరాల పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క చిన్నారిని అంగన్వాడీలో నమోదు అయ్యేటట్టుగా గృహ సందర్శన ద్వారా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని చేసిన ఆదేశాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సూపర్వైజర్ రమణ అధ్యక్షతన అంగన్వాడి కేంద్రాల్లో బడి గంటను మోగించి మూడు సంవత్సరాలు పూర్తయిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించారు. ఈ కార్యక్రమంల ప్రతి ఒక్క తల్లి తండ్రి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, శోభారాణి ,విజయలక్ష్మి , ఆయాలు, తల్లులు, పిల్లలు

## భూభారతి సదస్సులు రైతులు వినియోగించుకోవాలి

రాజాపేట, జూన్ 13 ప్రభాతవార్త

భూభారతి సదస్సులు రైతుల సద్వినియోగం చేసుకోవాలని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ కోరారు. శుక్రవారం రాజపేటలో భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారం రాజపేట మండలంలోని రాజాపేట, పాముకుంట గ్రామాలలో జరిగాయి. రైతులు ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేసి రసీదులు పొందారు. పాముకుంట గ్రామంలో తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత బృందం రెవెన్యూ సదస్సులో పాల్గొనగా రాజాపేట లో నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్ రెడ్డి బృందం భూభారతి దరఖాస్తులు స్వీకరించారు. ఏ ఆర్ ఐ నర్సింలు, జూనియర్ అసిస్టెంట్ లు రాజశేఖర్, ఆనంద్ కుమార్, సురేఖ, రికార్డు అసిస్టెంట్ కే. శీను, బీ. లక్ష్మి , భూభారతి ఆపరేటర్ కే. చంద్రశేఖర్ , ఔట్సోర్సింగ్ శ్రీనివాసు, నాయబ్ తాసిల్దార్ బృందంలో ఎమ్మార్ఐ సీనియర్ అసిస్టెంట్ ఎస్పి రమేష్, ఎం. పి. ఎస్. ఓ. ఈ. శ్రీకాంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వి ఉపేంద్ర, రికార్డ్ అసిస్టెంట్ ఏ. రవీందర్, రికార్డ్ అసిస్టెంట్ కే. సరస్వతి, టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ ఎస్. రాజశేఖర్, అవుట్సోర్సింగ్ జి. స్వామి తదితరులున్నారు. కాంగ్రెస్ నాయకులు రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, దాత, మండల నాయకులు నమిల కేదారి గౌడ్, రేగు సిద్ధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం.

.ఆలేరు జూన్ 13 ప్రభాతవార్త



కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్ అన్నారు .శుక్రవారం ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. లబ్ధిదారులందరూ త్వరితగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో 6 వ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, సిద్దులు,వట్టిపల్లి లక్ష్మణ్, దొంతుల రంజిత్, పర్శి నరేశ్,కుళ్ళ శేఖర్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## అమ్మ మాట అంగన్వాడి బాట



తుర్కపల్లి, జూన్ 13 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం మాదాపూర్ సెక్టార్ ములకలపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నజీమోనిస ఆధ్వర్యంలో ప్రీస్కూల్ తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి స్కూళ్లకు వచ్చే పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య వర్క్బు బుక్స్ రాయించడం జరుగుతుందని, తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి బుధవారం పిల్లలకు ఎగ్ బిర్యానీ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వౌ సులోచన, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆయా కె మాధవి, గర్భిణీలు, బలంతలు, తల్లులు, పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తుర్కపల్లి ,జూన్ 13 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన చెన్నూరి మైసమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని తాజా మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేష్, గ్రామస్తులు, పాల్గొన్నారు

## రాజపేటలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి :

రాజాపేట, జూన్ 13 ప్రభాతవార్త



రాజపేటలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని, మండల విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం మార్గం ఏర్పాటుకు కృషి చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడు. ప్రభుత్వం ఆలంభిస్తున్న విధానాలతో రాజపేట ప్రైవేట్ కళాశాలతో పాటు ఇతర మండలాలలోని ప్రైవేట్ కళాశాలలు ఫీజు రియంబర్స్మెంట్ ఇతర కారణాలతో మూతపడ్డాయని విమర్శించారు. మారుమూల మండలంలో ప్రైవేట్ కళాశాల ద్వారా ఇంటర్ డిగ్రీ విద్య కొనసాగించిన పిల్లలకు ప్రస్తుత కాలేజీ మూతపడడంతో పదవ తరగతి వరకే విద్య ఆగిపోయే ప్రమాదం ఉందని వెంటనే రాజపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రితో సన్నిహిత సంబంధాలు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే కళాశాల ఏర్పాటు చేసి ఈ విద్యా సంవత్సరం నుండి కొనసాగించాలని అందుకోసం అన్ని పార్టీలు కూడా సహకరించనున్నట్లు చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాలలోని ఉన్నత పాఠశాలల నుండి మొత్తం దాదాపు 400 మందికి పైగా విద్యార్థులు ఎస్ఎస్సి లో ఉత్తీర్ణత పొంది ఇంటర్ చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఎక్కువ ధాన్యం కొనుగోలు...

. రాజపేట, జూన్ 13 ప్రభాతవార్త

మండలంలో రబీ సీజన్లో గత ఏడాది కంటే ఈసారి ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సాధించారు. మండలంలోని 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన పిఏసిఎస్ 2. 90 లక్షల బ్యాగుల ధాన్యం రైతుల నుండి సేకరించారు. దీంతో 1. 16 లక్షల క్వింటాళ్ల ధాన్యం రైతులు విక్రయించగా వారికి 26 కోట్ల 91 లక్ష 20,000 రూపాయలు ప్రభుత్వం చెల్లించింది. గత రబీ సీజన్లో రెండు లక్షల బ్యాగులకు పైగా ధాన్యం కొనుగోలు చేయగా ఖరీఫ్ సీజన్లో 2.16 లక్షల బ్యాగులను ధాన్యాన్ని సేకరించారు. ప్రభుత్వ ప్రచారం వల్ల దళారులకు దాన్యం అమ్మకుండా గిట్టుబాటు ధర రావడంతో కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని పూర్తిస్థాయిలో రైతులు ఈసారి విక్రయించారు.

## విద్యార్థుల నమోదు పెంపుకు కృషి చేయాలి

### అక్షరాభ్యాసంలో పాల్గొన్న కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నిర్మితమవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి అడ్మిషన్ రిజిస్టర్ లు, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మొత్తంలో నూతనంగా విద్యార్థులు చేరేలా చూడాలని సూచించారు.ప్రాథమిక పాఠశాల నుండి ఐదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులను వెంటనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరో తరగతిలో చేర్పించే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఇప్పటి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 మంది నూతనంగా అడ్మిషన్ పొందారని



ఉపాధ్యాయులు వివరించారు.తదుపరి ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న షేక్ ఉమేజా,షేక్ హైరసభ లకు అక్షరభాస్యం చేయించి ఆంగ్లంలో ఏ బి సి డి లు రాయించారు.రెండో తరగతిలోని విద్యార్థులకు బుక్స్,యూనిఫామ్ అందజేశారు.ప్రాథమిక స్థాయి నుండే మంచిగా చదువుకోని ఉన్నత స్థానాలకి చేరుకోవాలని ఆకాక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హెచ్ ఎస్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు వెంకట నర్సమ్మ,ప్రతాప్ కుమార్, రాజు,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అనం , బాలచందర్ పాల్గొన్నారు.




## రేషన్ షాపును తనిఖీ చేసిన తాసిల్దార్

తిరుమలగిరి జూన్ 13 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తిరుమలగిరిలో రేషన్ షాప్ నెంబర్ 1 ను తిరుమలగిరి మండల తాసిల్దార్ బి.హరి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రజలకు బియ్యాన్ని సక్రమంగా ఇవ్వాలని ఆయన సూచించారు ఈ నెల చివరి వరకు అందరికీ సన్న బియ్యం వస్తాయని ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఆయన సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి స్టాక్ రిజిస్టర్ బియ్యం నాణ్యతను చెక్ చేయడం జరిగింది. రెవెన్యూ సిబ్బంది అంగన్వాడి టీచర్ డీలర్స్ తదితరులు ఉన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

14 న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ కోరారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ నెల 14న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిభందనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ తదితర కేసుల్లో కక్షి దారులు రాజీ పడే అవకాశం ఉంటుందన్నారు.రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఎవరైనా తమకు సంబంధించి కేసులలో రాజీ పడాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని అన్నారు.



## వెంపటి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

తుంగతుర్తి . జూన్ 13.ప్రభాతవార్త,



బడులలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫార్మ్, క్రీడలు విభిన్న సంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సహిస్తున్నామని అన్ని రకాల ప్రవేశ పరీక్షలకు తర్ఫీదు ఇస్తున్నామని, తెలిపారు.ఎలాంటి ఫీజులు లేకుండా నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు గట్టు మాధవి, బండారు భవాని,జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్,మాలోత్ కృష్ణ,శిలోజు రమాదేవి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను పెంచి కళాశాలలను బలోపేతం చేయాలని సూర్యాపేట జిల్లా ప్రత్యేక అధికారి ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ హేమచందర్ అన్నారు.శుక్రవారం నెమ్మికల్ ప్రభుత్వ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఏడాది కన్నా ఈ ఏడాది 30!! అడ్మిషన్లను పెంచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని సూచించారు. కళాశాల పరిసర ప్రాంతాల్లోని పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను జూనియర్ కళాశాలలో చేర్పించాలన్నారు.ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ పాఠశాలకు అందిస్తుందని కళాశాలలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు .ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్ లైబ్రరీ రీడింగ్ రూమ్స్ తరగతి గదులు ఫర్నిచర్ ఉచిత పాఠ్యపుస్తకాలను అందిస్తున్నామన్నారు. .ఇప్పటివరకు వచ్చిన అడ్మిషన్లు



చాలా తక్కువ అని అధ్యాపకులు ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఒక పాఠశాలకు ఒక ఇన్చార్జి చొప్పున ఏర్పాటు చేసి ఒక్కొక్కరు 20 అడ్మిషన్లు చేయాలని కోరారు జిల్లాలో గతంలో 2200 అడ్మిషన్లు ఉన్నాయని ఈ ఏడాది 3500 కు పెంచే బాధ్యత తీసుకున్నామన్నారు 15 రోజుల్లో పూర్తిస్థాయిలో అడ్మిషన్లు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గుణగంటి వెంకటేశ్వర్లు అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

భువనగిరి రూరల్ జూన్ 13 ప్రభాతవార్త

:భువనగిరి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన ఒంగేటి సురేందర్ రెడ్డి ప్రమాదవశాత్తు ఇటీవల మృతిచెందగా గురువారం సాధినేని లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సాధినేని ఉపేందర్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్, గ్రామ మాజీ వార్డు సభ్యులు తోటకూర వెంకటేష్ యాదవ్, మండల నాయకులు గజ్జి నరేష్ యాదవ్, ఎర్రబోయిన జ్ఞానేశ్వర్ యాదవ్, వంగేటి అంజిరెడ్డి, రంగ బాలకృష్ణ గౌడ్, గజ్జి నాగరాజు యాదవ్, శ్రీరామ్,, మహేష్, లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ గెలల నాణ్యత యాజమాన్య పద్ధతుల పైన శిక్షణ

తుంగతుర్తి . జూన్ 13. ప్రభాతవార్త,

తోటలను సాగు చేసే రైతులు ప్రాథమిక దశ లోనే సరైన యాజమాన్యం పద్ధతులు పాటించినట్లు అయితే మంచి దిగుబడి సాధించ వచ్చు అని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జే హరీష్ అన్నారు. శుక్రవారం మండలం లోని కేశవపురం గ్రామం లో సాగు చేస్తున్న తూము వెంకన్న, సత్యనారాయణ ల ఆయిల్ పామ్ తోటలో గెలల కోత, నాణ్యత ప్రమాణలా పైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు యాజమాన్యం పద్ధతులు పాటించినట్లు అయితే దీర్ఘ కాలం పాటు మంచి దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. ఆయిల్ పామ్ తోటలు నీటి ఎద్దడి కీ గురికాకుండా చూసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ఎరువులు వేసి నట్లు అయితే నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు.ఉద్యాన శాఖ ద్వారా తోటల సాగు కూ ప్రోత్సాహం అందిస్తున్నరని రైతులు రాయితిలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జూనియర్ మేనేజర్ వి శశి కుమార్,పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, యనగందుల రమేష్, నాగరాజు,రైతులు కేశవ్ రెడ్డి, తూము రమేష్, సత్యనారాయణ, నర్సయ్య, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్లచెరువు జూన్ 13ప్రభాతవార్త*

శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ, సుదర్శనం ప్ర సాదాచార్యులు,



మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామ దేవశివాచార్య, మారేపల్లి పవనకుమారాచార్యులుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## ఉపాధి నిధులతో వ్యవసాయం అభివృద్ధి చెందాలి

**.ఎంపిడివో ఖాజా అజర్ అలీ**



*మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త*

దేవలమాధారం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ నిధులతో జరుగుతున్న మార్కమ్మ రేగడి భూముల కందకాల పనులను ఎంపిడివో ఖాజా అజ్గ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధి నిధులతో వ్యవసాయ భూములు అభివృద్ధి చెందాలని, పనులు నాణ్యవంతంగా చేయాల ని, నిరుపేద కూలీలు అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డితోపాటు గ్రామ పంచాయితీ సిబ్బం ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ మాజి అధ్యక్షునికి మాతృవియోగం

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 13*



మండలం కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అమ్మనబోలు గ్రామ మాజీ సర్పంచ్ పైళ్ళ మధుసూదన్ రెడ్డి , పైళ్ల శశిధర్ రెడ్డి లకు మాతృవియోగం సంభవించింది.వారి మాతృమూర్తి పైళ్ల లక్ష్మమ్మ అనారోగ్యంతో శుక్రవారం అకాల మరణం చెందడంపట్ల పలువురు నాయకులు వారికి తమ ప్రగాఢసానుభూతిని తెలుపుతూ నివాళులు అర్పించారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.నివాళులు అర్పించిన వారిలో అమ్మనబోలు గ్రామ మాజీ సర్పంచ్ కావేటి యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కే .పరశురాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనుకుల వెంకటరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు రాపోలు వెంకన్న, గిన్నెల శివ కుమార్, బొమ్మిడి లవ కుమార్,జె రమేష్, యూనిస్, ఎనుముల మల్లారెడ్డి,శ్రీను, సురేష్, తదితరులు ఉన్నారు.

## లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన ప్రజా గాయిని

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 13*

మండలంలోని అమ్మనబోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పైళ్ళ మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి పైళ్ళ లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు.శుక్రవారం ప్రజా గాయిని నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్పక్క ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.నివాళులు అర్పించిన వారిలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నర్సరీలో పెట్టిన మేరీమాత విగ్రహమును చర్చికి తరలించిన అధికారులు

*మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త*



వెంకటరామాపురం గ్రామంలో శుక్రవారం గ్రామంలో గల నర్సరీ స్థలంలో గోవర్ధన్రెడ్డి అనే వ్యక్తి మేరీ మాత విగ్రహాన్ని నర్సరీలో పెట్టాడు. అట్టి మేరీమాత విగ్రప ాము పరిశీలించి అధికాం ులు నర్సరీ నుంచి తొలగించి చర్చికి విగ్రహమును తరలించారు. అట్టి మేరీమాత్ర విగ్రహమును చర్చిలో ఉంచారు. ఈ కార్యక్రమంలో సిఐ రజితారెడ్డి, తహసిల్దార్ నూకల రాజేందర్రెడ్డి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎస్ఐ పరమేష్, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్కుమార్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

*మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త*





మేళ్లచెరువు, వెంకటరామాపురం, యర్రగట్టుతుండా, వేపలమాదారం, వెల్లటూరు, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, దుబ్బతండా, కప్పల కుంటతండా, కిందితండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా గ్రామాలలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం, బాలలసభ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యా యులు వేనేపల్లి నర్సింహారావు, ఆకుల కోటేశ్వరరావు, ఉల్లంగంటి రామకోటేశ్వరరావు, దేవరం శ్రీధర్, వచ్చ నాగేశ్వరరావు, శ్రీనివాసనాయక్, లకావత్ రమేష్, షేక్ షరీఫ్, బాణోతు మాన్సింగ్, గుగులోతు బాలయ్య, నాగెళ్ల నర్సింహారెడ్డి, బాడిశె పుల్లయ్య, బొర్ర వీరయ్య, గండు వీరస్వామి, సాలె సుధాకర్, కాసర్ల రమేష్, సాయిని రమేష్ పాటు ఉపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమై విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు కోట్యానాయక్ అన్నారు.శుక్రవారం మిర్యాలగూడమండలం గోగువారిగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షర్యాభాసం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ఉచిత పాఠ్య, నోట్పుస్తకాలతో పాటు, మధ్యాహ్న భోజనపథకం,ఏకరూప దుస్తులు పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లల్ని చదివించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనాచారి, కవిత, అంగన్వాడీ టీచర్ జంగా మల్లేశ్వరమ్మ, అదర్శకమిటి చైర్మన్ చంద్రమ్మ, ఎస్హెచ్జి పురం స్వాతి, అంగన్వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

*రామన్నపేట, జూన్ 13 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంను ఆయన ప్రారంభించి చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని తెలిపారు .నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. యోగా, కరాటే, ఆటపాటల ద్వారా పాఠ్యాంశాల బోధన జరుగుతుందని మానసికంగా, శారీరకంగా పిల్లలు అభివృద్ధి చెందాలంటే మరియూ తమ పిల్లల మంచి భవిష్యత్తుకు గట్టి పునాది ఉండాలంటే తమ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎంఈఓ గవ్వ జ్యోతి, నాయకులు గోదాసు పృథ్వీరాజ్ , ఎండి రేహాన్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



్ర గత ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సూర్యాపేట జిల్లా నాటి తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు వంద మంది ఉద్యమకారులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసకల జనులు నిస్వార్థంగా, త్యాగ నిరతితో దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ఫలితంగా, బలిదానాల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందిని అన్నారు. దాదాపు ఆరు దశాబ్దాలపాటు సాగిన తొలి దశ, మలిదశ ఉద్యమాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 1300 మంది బలిదానాలకు పాల్పడ్డారన్నారు. ఇంత ఘనమైన చరిత్రను గత పదేండ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విస్మరించింది అన్నారు. ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా, గుర్తింపు లేక మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారంతా తీవ్ర మనోవేదనకు లోనయ్యారని పేర్కొన్నారు.గత ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని ఇమిడింప చేస్తామని , ఉద్యమ కారుల సంక్షేమానికి తోడ్పడుతాము అని ఇచ్చిన హామీ తెలంగాణ ఉద్యమకారులకు ఎంతో ధైర్యాన్ని, ఆనందాన్ని ఇచ్చిందన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన ఆ హామీలను నెరవేర్చి, ఉద్యమకారులు ఆత్మగౌరవంతో బతకడానికి తోడ్పడాలని కోరారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలనీ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలనీ.సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు వాటా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొలి మలిదశ ఉద్యమకారులు కుంట్ల ధర్మార్జున్, మండాది డేవిడ్ కుమార్, రాయపూడి వెంకటేశ్వరరావు, తండు నాగరాజు, గట్ల రమా శంకర్, సామ అంజిరెడ్డి,బొల్లె వెంకన్న, కిరణ్ కుమార్ ముదిరాజ్, కునుకుంట్ల సైదులు, బొజ్జ సైదులు, బాలెంల కిరణ్ కుమార్, నవిల ఉపేందర్, బాలు నాయక్, అనంతుల మధు, బాష్పంగు సునీల్, తన్నీరు వాసు, సుదర్శన్, వెంకటనారాయణ, సత్యనారాయణ, పంతం యాకయ్య, బోడ శ్రీరాములు, బాలేము కిరణ్ కుమార్ సత్యనారాయణ రెడ్డి కృష్ణమూర్తి,రమణ,రవీంద్ర రావు,తెలంగాణ జానీ తదితరులు పాల్గొన్నారు

## పిల్లలకు అక్షరాభ్యాసం

*తిరుమలగిరి జూన్ 13 ప్రభాతవార్త.*



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా శుక్రవారం నాడు ప్రాథమిక పాఠశాల తిరుమలగిరి నందు ఉదయం 10:30 లకు ఎల్కేజీ మరియు యూకేజీ పిల్లలకు సామూహిక అక్షరాబ్యాసం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ తిరుమలగిరి మండల తహశీల్దార్ హరిప్రసాద్ తిరుమలగిరి మండల ఎంపీడీవో లాజర్ , మండల విద్యాధికారి ।. శాంతయ్య , మండల నోడల్ అధికారి దామెర శ్రీనివాస్ ఏ ఏ పి సి చైర్ పర్సన్ కొంపల్లి ఉమ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి చామంతి నరేష్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలని బాగా అభివృద్ధి చేశారని , తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయంగా రూపాయలు 5000 ప్రకటించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. అశోక్ రెడ్డి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్. కవిత , కె. సత్యనారాయణరెడ్డి , ఎన్ . వెంకట్రామనర్సయ్య , బి. సౌమ్యబాయి , టీ.గిరి , టి. రవీందర్ , తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సొసైటీలకు ఏకకాలంలోఎన్నికలు నిర్వహించాలి

*బొమ్మలరామారం జూన్ 13 ప్రభాతవార్త :*



రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పెంపకందారుల ప్రాథమిక సహకార సంఘాలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శక్రవారం బొమ్మల రామారం మండల కేంద్రంలోని మదిరాజ్ భవనంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల సదస్సు ను గొర్రెల మేకల సంక్షేమ మండల అధ్యక్షులు బుడుమ శ్రీశైలం అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్దెపురం రాజు హాజరై అనంతరం మాట్లాడుతూ సొసైటీలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించక పోవటం వల్ల గొల్ల కురుమలు నిరాధరణకు గురవతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో 421గ్రామాలు 344 సొసైటీలలో 24,890 సభ్యులు ఉండగా వీటిలో ప్రభుత్వానికి 71 సంఘాలు ఎన్నికలు జరపాలని ధరఖాస్తు చేసుకోగా 37 సంఘాలకు మాత్రమే అధికారికంగా ఎన్నికలు జరిపారని తెలిపారు.జిల్లా పశుసంవర్ధక శాఖ మరియు సహకార సంఘం అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వ ఖర్చులతో ఓటర్ల జాబితా తయారుచేసి జిల్లాలోని అన్ని సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.100 రోజుల్లో గొల్ల కురుమల ఖాతాలో రెండు లక్షల రూపాయలు నగదు జమ చేసి రెండవ విడత గొర్రెల పంపిణీ చేపడతామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి చ 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,ఉచిత వైద్యం,గొర్రెల భీమా,గొర్రెల కాపరులకు ఎక్స్ గ్రేషియా,ఫించన్లు మొదలైన సమస్యల పరిష్కారానికై రాబోయే రోజుల్లో జి ఎన్ పి ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఛైర్మెన్ గూదె బాలనర్సింహ్మా,బిలీశిలీ మండల కార్యదర్శి జెట్ట చిరంజీవి,బైరబోయిన రాజు,మోటె రమేష్,రాసాల మల్లేష్,గుజ్జ క్రిష్ణ, మోటె బీరప్ప,మచ్చాని రమేష్, చీర బాలరాజు,చీర గణేష్,బుడుమ వెంకటేష్,దండెబోయిన కొండల్, దేవతల కుమార్ పాల్గొన్నారు.

## శీ యారెడ్డిని సన్మానించిన కలెక్టర్.

*తిరుమలగిరి జూన్ 13 ప్రభాతవార్త.*



ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షలో జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన దుంపల పూజ్య శ్రీయారెడ్డిని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ గురువారం నాడు జిల్లా కేంద్రంలోని తన ఛాంబర్ లో సన్మానించారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన దుంపల మురళీధర్ రెడ్డి. లక్ష్మీ ్ర ప్రియ దంపతుల కూతురైన శ్రియా రెడ్డి జాజిరెడ్డి గూడెం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదవ తరగతిలో 567 మార్పులు సాధించి మండలంలో ప్రధమ స్థాయిలో జిల్లాలో ద్వితీయ స్థాయిలో ఉత్తీర్ణత సాధించారు ఇందుకుగాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సీల్డ్ తో పాటు ప్రశంసా పత్రం, అబ్దుల్ కలాం ఆత్మకథ డైరీ తో పాటు 2000 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రియా రెడ్డినీ పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి.,

*సూర్యాపేట టౌన్, జూన్ 13. ప్రభాతవార్త:*



ఈరోజు సూర్యాపేట జిల్లాలో గల ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనీ, ప్రయివేట్ పాఠశాలలు వసులు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలంగాణ యువజన సంఘమ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించటం జరిగిందిఈ సందర్బంగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల.. ..మధు మాట్లాడుతూప్రజల ప్రాథమిక హక్కు, ప్రభుత్వం కనీస బాధ్యత అయిన ఉచిత నాణ్యమైన విద్యను ప్రభుత్వం అమలు చేయాలనీ కోరారు అనుమతుల లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యల పై,విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగాఫిట్ నెస్ లేని మరియు సేఫ్టీ లేకుండా రోడ్ల పైకి విద్యార్థుల తో వస్తున్న ప్రయివేట్ విద్యాసంస్థల వాహనాల పై మరియు యాజమాన్యలపై చర్యలు తీసుకోవాలని అన్నారువిద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ అధిక ధరలకి బుక్స్ మరియు స్టేషనరీ అమ్ముతున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు.విద్యా వ్యాపారన్ని ప్రభుత్వం అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, విప్లవ్ కుమార్, బంటు సందీప్, శిలోజు గౌతమ్ చారి, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

*తుంగతుర్తి . జూన్ 13.ప్రభాతవార్త:*

వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ లింగమూర్తి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గానుగ బండ గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను వివరించారు. నిక్షయ్ శివిర్ 2.0 క్యాంపు ద్వారా గ్రామంలో 26 మందికి నుంచి స్ఫుటం నమూనాలను సేకరించి సిబిఎన్ ఏఏటి ల్యాబ్ కు పంపించామని తెలిపారు. అలాగే 26 మందికి క్షయ నిర్ధారణ పరీక్షలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రవికుమార్, వైద్య సిబ్బంది కిరణ్ కుమార్ ,గాజుల సోమన్న, యాదగిరి ,నరసింహ చారి ,ఏఎన్ఎం నాగలక్షి ్ర, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్ ,ఆశాలు రమా ,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరణ

*తుంగతుర్తి. జూన్ 13.ప్రభాతవార్త:*

_జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన 1989 !!1990 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు బీరువా బహుకరణ చేశారు .మే 11 ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని అందులో తీసుకున్న నిర్ణయం ప్రకారం శుక్రవారం పాఠశాలకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ,ఉపాధ్యాయ బృందం జి భాస్కర్ ,కే సహదేవ్ ,కే యాకయ్య ,వి కృష్ణవేణి, పి రవికుమార్ , జె రాజన్న ,డి రాజు ,కే నవీన్ ,ప్రసాద్, డి సునీత, ఎండి ఇంతియాజ్ ,ఏ రవికుమార్ ,మధుకర్ ,ప్రవీణ్ కుమార్ తో పాటు పూర్వ విద్యార్థులు గుండ గాని రాములు గౌడ్ ,గణేష్, గోపగాని వెంకన్న ,పెండెం వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.



## మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 13, ప్రభాతవార్త*

:హిందూ మత సాంప్రదాయాల ప్రకారం తాము మొక్కు తీర్చుకోవడానికి తమ ఇంటి ఇలవేల్పు ఎల్లమ్మ తల్లి పండుగ చేసుకున్నందుకు తమ పైన కేసు నమోదు చేసిన మోతే ఎస్సై పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని బాధితురాలు లచ్చుమల్ల రమణమ్మ కోరారు. ఈ మేరకు శుక్రవారం సూర్యాపేటలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ తమ చిన్న కూతురు వివాహము జూన్ 6వ తారీఖున నిశ్చయమైందని, తమకు ఉన్న దేవుని మొక్కు ప్రకారము తమ సొంత గ్రామమైన మోతే మండల కేంద్రంలో ఎల్లమ్మ దేవత పండగ చేసుకుంటూ ఉండగా తమ బంధువులైన క్రిస్టియన్ మతానికి చెందిన బావ,మరుదులు అయిన లచ్చుమల్ల వెంకటయ్య, లచ్చు మల్ల శ్రీనివాస్ (కానిస్టేబుల్), లచ్చు మల్ల స్వప్న (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) యశోద, లచ్చు మల్ల రాజు కలిసి ఎల్లమ్మ గుడికి వెళ్లకుండా కంచె వేసి అడ్డుపడ్డారన్నారు. ఈ విషయంలో ఎల్లమ్మ పండుగ చేసుకోకుండా అడ్డుకోవడమే కాకుండా వారే వంద నెంబర్ కు కాల్ చేశారని, సత్యం కుమారుడు లచ్చుమల్ల రాజు కు కానిస్టేబుల్ శ్రీనివాస్ డబ్బులు ఇచ్చి బాగా త్రాపించి తమను చంపమని ఉసి గొలిపాడని, ఫోన్లో చంపుతామని బెదిరించిన ఆడియో సాక్ష్యం కూడా తమ వద్ద ఉందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్న మోతే ఎస్సై యాదవేందర్ రెడ్డి సంఘటన పట్ల ఎలాంటి విచారణ చేయకుండానే ఏకపక్షంగా వ్యవహరించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని స్టేషన్ కి వెళ్ళిన తమను దూషించారని ఆరోపించారు. ౧అడ్డుపెట్టుకొని భూమిని అక్రమంగా అక్రమించి తమను గత కొంత కాలంగా వేధిస్తూ చంపుతామని బెదిరిస్తున్న తన బావ మరుదులు, కానిస్టేబుల్ లచ్చు మల్ల శ్రీనివాస్, రాజులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈతమకు చావే శరణ్యమని లచ్చు మల్ల రమణ ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇండ్లు

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ

*బీబీనగర్, జూన్ 13 ప్రభాతవార్త:*






కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పేదలకు ఇండ్లు మంజూరు చేసిందని, అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పి ఆర్ జి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి 717 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా, అర్హులైన లబ్ధిదారులందరికీ నిలువ నీడను కల్పించాలని గొప్ప ఉద్దేశంతో ఇందిరమైన పథకం ప్రవేశపెట్టిందన్నారు. పేదల సొంత ఇంటి కలలను ప్రభుత్వం దశలవారీగా నెరవేరుస్తుందని, ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పట్టాలు ఇవ్వడం ఒక పండుగ వాతావరణంగా ఉందన్నారు. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే ఆ కుటుంబాలు బాగుంటాయని అన్నారు. రేకులు, పైకప్పులు లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ బేస్మెంట్ కట్టుకునేందుకు లక్ష రూపాయలు లేంటల్ వరకు నిర్మించుకున్న వారికి మరో లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఈ విధంగా మొత్తం ప్రతి ఇంటికి ఐదు లక్షల అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు కట్టుకునేందుకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం తో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేదలకు ఇండ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషమని గత కాంగ్రెస్ నాయకులు కట్టించిన ఇల్లే తప్ప పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం గా ఇందిరమైన మంజూరు పత్రాలు పంపిణీ జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్సలు బాగా లేకపోయినా ప్రతి నెల వడ్డీ అసలు 6,500 కోట్లు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పేద ప్రజలకు ఇందిరమ్మ రేషన్ కార్డులు, ఇండ్లు సన్న బియ్యం పథకం వంటి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష   ్యమని అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి హెచ్ఎండి నిధులు 56 కోట్లు మంజూరయ్యాయని బీబీనగర్ 16 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల్లో వచ్చిన నిధులు ఇప్పుడు 18 నెలల్లో తీసుకొచ్చామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుభాషిని, యంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు సందిగారి బసవయ్య, చెరుకు అచ్చయ్య గౌడ్, కడెం రాజేష్ బాబు, పంజాల వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, పాండురంగం గౌడ్, దండెం ప్రభాకర్, బండారు అగమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం



*మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు,మౌలిక వసతుల కల్పనకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. ప్రభుత్వం ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహిస్తున్నఅచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని షాబునగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోట్పుస్తకాలతో పాటు ఏకరూపదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యాశాఖ అధ్వర్యంలో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం రూపొందించిన కార్యక్రమాలను ప్రజాభాగస్వామ్యంతో నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడంతో పాటు బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేలా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్నసౌకర్యాలను వివరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రజలను చైతన్య పరచాలన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా పాఠశాలలపనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మూతబడిన సున్నా నమోదు పాఠశాలలను స్థానిక ప్రజల సహకారంతో వాటిని పునఃప్రారంభించేలా చూడాలన్నారు.మనబడిని మనమే కాపాడుకుందాం అనే లక్ష్యంతో స్థానిక మాజీ కౌన్సిలర్ బంటు లక్ష్మినారాయణ సహకారంతో 50 మీటర్ల పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనంతరంస్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మిర్యాలగూడమండల విద్యాధికారి లావూరి బాలునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరయ్య, మంగమ్మ,హరి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్రెడ్డి, నాయకులు చిలుకూరి బాలు, మేకల శ్రీనివాస్, బాసాని గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన వాణిజ్య పంటలను సాగు చేయాలి

*జూన్ 13 ప్రభాత వార్త తిప్పర్తి*





రైతులు వ్యవసాయం ద్వారా మంచి లాభాలు సంపాదించేందుకు ఎప్పుడూ పండించే సాధారణ పంటలు కాకుండా, ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పంటల వల్ల అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని అన్నారు.ముఖ్యంగా ఇటీవలి కాలంలో పలువురు రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ మంచి లాభాలను పొందుతున్నారని, నల్గొండ జిల్లాలో విభిన్న పంటలను పండించి అధిక ఆదాయం ఆర్జిస్తున్న రైతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తిప్పర్తి మండలం,అంతాయ గూడెం లో రైతు కమలాకర్ రెడ్డి సాగు చేస్తున్న "అంజీర"తోటను పరిశీలించారు. అంజీర ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారని? పండిన పంటను ఎక్కడ అమ్ముతున్నారని? మార్కెట్ ఉందా? నీటి సౌకర్యం ఉందా? ఫామ్ పాండు ఏమైనా నిర్మించుకున్నారా ? బ్రాండింగ్ ,మార్కెటింగ్ ,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది ఎకరాలలో అంజీర సాగు చేశామని, ప్రస్తుతం ఇది మొదటి పంట అని, 15 నెలలు అవుతున్నదని, ఈ జనవరి నుండి దిగుబడి మొదలయిందని, ఒక ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, డ్రిప్ పద్ధతిలో నీళ్లు అందిస్తున్నామని, ప్రస్తుతం ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తున్నదని, సరాసరి ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయల లాభం వస్తున్నదని ,స్థానిక మార్కెట్ తోపాటు, చెన్నై, బెంగళూరు వంటి పట్టణాలకు పంపిస్తున్నామని, గతంలో వాటర్ మిలన్, బొప్పాయి,వంకాయ వంటి పంటలు పండించడం జరిగిందని, ఇప్పుడు వాటికి బదులుగా అంజీర తోటను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంజీర కు బ్రాండింగ్ చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ,అలాగే మార్కెటింగ్ లో సహాయం చేసే అంశం, స్థానిక స్వయం సహాయక మహిళా సంఘాల సహకారంతో వీలైతే ఒక రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్ కు చర్యలు తీసుకోవాలని ,ప్యాకింగ్ హౌస్ కు ఆర్థిక సహాయం అందించే విషయం పరిశీలించాలని ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. జిల్లాలో అంజీర తోపాటు, ఇతర ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు పండిస్తున్న రైతుల పంటలకు బ్రాండింగ్ కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాలని, స్వయం సహాయక బృందాలతో అనుసంధానం చేసుకుని రైతులకు మంచి ధర వచ్చేలా, మార్కెటింగ్ లభించే విధంగా లేబులింగ్ చేసి పంపించేలా ఉన్న అవకాశాలు అన్నింటిని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతు కమలాకర్ రెడ్డి సుగుణమ్మ దంపతులను శాలువాతో సన్మానించారు. వారు పండిస్తున్న అంజీర తోట బాగుందని, వీరిని చూసి ఇతర రైతులు కూడా ముందుకు రావాలని ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్, మొక్కలకు సబ్సిడీపై ఆర్థిక సహాయం అందించేందుకు అవకాశాలు ఉన్నాయని ,వీటిని రైతులు సద్వినియోగం చేసుకొనిఉద్యాన, వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని ,వీటి ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి అనంత రెడ్డి,తహసిల్దార్ పరశురాం,ఇతర అధికారులు,తదితరులు ఉన్నారు.

# మాకు న్యాయం చేయండి...

-అయితగోని నర్సింహ కుటుంబ ఆవేధన
-లబ్దిదారులకు అందని ఇందిరమ్మ ఇల్లు
-అధికారుల ఇష్టారాజ్యంపై మండలంలో ఆగ్రహం
-అధికారుల నిర్లక్ష్యం ఏంటీ,ఇది ప్రజాస్వామ్యంలో జరుగుతున్నదేనా..
- .నైతికత ఎవరిది..న్యాయం ఎక్కడ... ప్రశ్నిస్తున్న ప్రజలు
- అర్హతలేనివారికి మంజూరైన ఇళ్లను రద్దు చేయాలి
- నిజమైన పేద కుటుంబాలకు తక్షణమే ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్

*గట్టుప్పల్,13జూన్,(ప్రభాతవార్త):*
పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇల్లు పథకం ప్రస్తుతం గట్టుప్పలన మండలంలో వివాదాస్పదమవుతోంది. లబ్దిదారుల ఎంపికలో అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, అనర్హులకు ఇండ్లు కేటాయించినట్లు మండల వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గట్టుప్పల్ మండల పరిధిలోని 7గ్రామపంచాయతీలకు చెందిన అనేకమంది నిజమైన పేదలు ఈ పథకంనుంచి తొలగించబడ్డారు.ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనల ప్రకారం గుడిసెలో నివసించేవారు,ఎటువంటి స్థిరాస్థిలేనివారు,ప్రభుత్వ ఉద్యోగం లేనివారు మాత్రమే ఈ పథకానికి అర్హులు.కానీ వాస్తవ పరిస్థితి చూస్తే 5ఎకరాల భూమి కలిగినవారు.నాలుగు చక్రాల వాహనాలు కలిగినవారు,ప్రభుత్వ ఉద్యోగులు లేదా,క్రెడిట్‌కార్డు పరపతులు ఉన్నవారు కూడా లబ్దిదారుల జాబితాలో ఉన్నటున ఆరోపణలు వెలువడుతున్నాయి.

**అంతంపేట గ్రామపంచాయతీవద్ద ఆంధోళన:**
గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామంలో స్థానికులు పంచాయతీ కార్యాలయం వద్ద ఆంధోళన చేపట్టి,లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పున:సమీక్షించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇల్లులేనివాడికి ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించగా,ఇల్లు ఉన్నవారికి మళ్లీ ఇల్లు ఇచ్చారని బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**అర్హులకు మొండిచేయి- అర్హులకు పట్టం:**
అధికారుల ఈ నిర్వాహకంపట్ల మండల ప్రజల



ఆగ్రహం వెల్లువెత్తుతోంది.వాస్తవ లబ్దిదారులను మోసంచేసి,అధికారపార్టీకి అనుకూలంగా ఉన్నవారికే ఇండ్లు కేటాయించడం అన్యాయమైందని ప్రజలు పేర్కొంటున్నారు.పలువురు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా,ఎవ్వరూ పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలు:**
..."నిజమైన పేదవాడికి న్యాయం చేయండి" అంటూఅయితగోని నర్సింహ కుటుంబం విజ్ఞప్తి
నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం,అంతంపేట గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నాయని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ విధానం ప్రకారం నిజమైన పేదవారికి ఈ పథకంద్వారా ఇల్లు మంజూరు కావాలి.కానీ స్థితిగతులు చూస్తే ఇల్లు కలిగి ఉన్నవారికి గృహాలు మంజూరు అవుతుండగా,అసలైన అర్హులు పట్టించుకోబడకుండా మిగిలిపోతున్నారు.అయితగోని నర్సింహ అనే వ్యక్తి కూలిపనులు చేస్తూ జీవనంసాగిస్తున్నాడు.పూరిగుడిసెలో



కుటుంబంతో కలిసి నివసిస్తూ,కనీస సౌకర్యంలేదని ఆయన భార్య కన్నీటిపర్యంతమైంది.

**పథకం నామమాత్రంగా మారిందా...**
గ్రామస్తులు చెబుతున్నదాని ప్రకారం పథకానికి సంబంధించిన లబ్దిదారుల జాబితా రాజకీయంగా ప్రభావితం అవుతోందని స్పష్టమవుతుంది.స్థానికంగా అధికార పార్టీకి చెందిన నాయకులు తమ అనుచరులకు లబ్దిని కట్టబెట్టే యత్నాలు చేస్తున్నారు.ఇల్లు కలనుకన్న నిజమైన పేదవాడు తిరిగిరోడ్డున పడకూడదంటే,ఇప్పటికైనా ప్రభుత్వం,జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకొని ఈ వ్యవహారాన్ని సమగ్రంగా విచారించి,అన్యాయం జరిగినవారిని సరిదిద్దాలి.గ్రామస్థాయిలో అధికారాన్ని మానవీయతతో వినియోగించకుండా లాభసాటి మోసాలకు వాడుకుంటే ఇందిరమ్మపేరు మసకబారుతుంది.

**నిజమైన పేదలకు న్యాయం జరుగుతుంది: ఎంపిడివో మాధవరెడ్డి**
ఇందిరమ్మఇల్లువంటి సంక్షేమ పథకాల్లో నిజంగా



అర్హులైన పేదలు ధరఖాస్తు చేసుకుంటే, వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని ఎంపిడివో మాధవరెడ్డి తెలిపారు.పై అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి అర్హులైనవారికి ఇండ్లు మంజూరు అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**"మాకు న్యాయం చేయండి " ఆవేధన వ్యక్తం చేసిన గరికల యాదమ్మ**
ఇందిరమ్మ ఇల్లుపథకంలో తనపేరు జాబితాలో లేనందున గరికల యాదమ్మ తీవ్ర ఆవేధన వ్యక్తం చేశారు.నాకు గుంట భూమికూడా లేదు,ఉండటానికి ఇల్లులేదు,అర్హురాలినైన నేను జాబితాలోకి రాకపోవడం అన్యాయం అంటూ కన్నీటిపర్యంతమైనది.పంచాయతీ అధికారులకు,సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులకు తన వినతి వెల్లబుచ్చారు.తగిన న్యాయం జరగాలని,ఇండ్ల పథకంకింద తనను కూడా లబ్దిదారిగా గుర్తించాలని ఆమె కోరుతున్నారు.

# అంతంపేట-లచ్చమ్మగూడెం రహదారి పరిస్థితిపై గ్రామస్తుల ఆవేదన

*గట్టుప్పల్,13జూన్,(ప్రభాతవార్త):*
గట్టుప్పల్ మండలంలోని అంతంపేటనుండి లచ్చమ్మగూడెం వరకు వెళ్లే రహదారి దారుణస్థితిలోఉందని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.తీవ్ర వర్షాలకారణంగా రహదారిపూర్తిగా దెబ్బతిని,ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి,మురికిగా మారిన ఈ మార్గం ప్రమాదాల బాటగా మారింది.ఈ మార్గంలో రోజూ వెళ్లే ప్రయాణికులు,విద్యార్థులు, యువకులు పలుమార్లు యాక్సిడెంట్‌లకు గురై,తీవ్ర గాయాలపాలవడంతోపాటు మరణించిన ఘటనలూ చోటుచేసుకున్నట్టు గ్రామస్తులు తెలిపారు."ఎంతమంది మరణించినతరువాత అధికారులు స్పందిస్తారు" అంటూ



ప్రజలు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు.సంబంధిత ప్రభుత్వ శాఖలు,ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించాలని ,రహదారిని తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి,శాశ్వత



పున:నిర్మాణం చేపట్టాలని,ప్రమాదాలను ముందే గుర్తించి ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు తక్షణమే తీసుకోవాలని గ్రామప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
అదేవిదంగా గ్రామపంచాయతీముందు రహదారి మరమ్మత్తులు తక్షణమే ప్రారంభించి,నీటి నిల్వలు తొలగించి,నిల్వలేకుండా నాణ్యమైన డ్రైనేజీ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇంకాఎంతకాలం ఇలా అన్యాయంగా ఊరక కూర్చోవాలి,మా పిల్లలు, కుటుంబాలు ఈ ప్రమాదమార్గంలో మానవ బలులుగా మారుతున్నాయని,ప్రజలప్రాణాలతో ఆటలాడే పరిస్థితిని ఇక తట్టుకోలేమని ఆవేధన వ్యక్తం చేశారు.తక్షణ చర్యలు తీసుకోకపోతే గ్రామప్రజలు ఆంధోళనలు,రాస్తారోకోలు చేస్తామని,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే మరిన్ని చర్యలు చేపడతామని హెచ్చరించారు.

**రహదారి మరమ్మత్తులకు వెంటనే చర్యలు తీసుకోవాలి**
**...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి గ్రామస్తుడు జంపాల లింగయ్య విజ్ఞప్తి**
నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలంలోని అంతంపేటనుండి లచ్చమ్మగూడెం గేట్ వరకు రహదారి



తీవ్రంగా దెబ్బతినడంతో రోజువారీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో గ్రామస్తుడు జంపాల లింగయ్య మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినమ్రంగా విజ్ఞప్తి చేశారు.ఈ రహదారి పరిస్థితి కారణంగా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రజల ప్రాణాలతో ఆటలాడే పరిస్థితి ఏర్పడింది. దయచేసి వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి,రహదారి మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జంపాల లింగయ్య కోరారు.స్థానిక నాయకుడు అయితగోని భుజంగం మాట్లాడుతూ గ్రామపంచాయతీ ముందు రోడ్డు ఆధ్వాన్నంగా మారిందని,తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామపంచాయతీ కార్యాలయానికి ముందు ఉన్న ప్రధాన రహదారి తీరు అధ్వాన్నంగా మారిందని,గ్రామస్తులు,ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి



వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాంతంలో రోజు ప్రయాణించే ప్రజలు నీటిమడుగుల కారణంగా జారిపడి గాయాలపాలవుతున్నారు.కాళ్లు,చేతులు విరిగిన సంఘటనలు పదేపదే జరుగుతున్నాయి.అధికారులు దీనిని గమనించి,ఇప్పటికైనా రోడ్డుపరులు వెంటనే చేపట్టాని ఆవేధనతో తెలిపారు.సంబంధిత రోడ్డు,మిషన్ భగీరథ,గ్రామీణ అభివృద్ధిశాఖల అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టిపెట్టి తక్షణ చర్యలు చేపట్టాలని,ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు

*రాజాపేట, జూన్ 13 ప్రభాతవార్త*
చల్లూరు, రఘునాథపురం గ్రామంలో భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు కంచర్ల రామాచంద్ర రెడ్డి తండ్రి కంచర్ల యాదగిరి రెడ్డి ఇటీవల మరణించారు, అదేవిధంగా కల్లూరి వేణు తండ్రి కల్లూరి దామోదర్ రెడ్డి మరణించడంతో భారతీయ జనతా పార్టి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ



అధ్యక్షులు మేకల రమేష్ చల్లూరు, ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి,బూత్ అధ్యక్షులు ముచ్చింతల రాజు, బూర్గు శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవాన్ రెడ్డి,గుజ్జ రామచేంద్రం, కటికం నగేష్, ఉచిత సందీప్ కుమార్, శాప మల్లేష్, బిళ్ళ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాద రైతుల కుటుంబాలకు బిజెపి నివాళులు.

*రాజాపేట జూన్ 13 ప్రభాతవార్త*
భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన మృతులకు శుక్రవారం రాత్రి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపి మోనం పాటించారు.

# ప్రజల్లో చైతన్యానికే పోలీస్ ప్రజా భరోసా





*చింతలపాలెం ( ప్రభాత వార్త ) జూన్ 13*

ప్రజలను చైతన్యం చేయడమే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యమని ఎస్సై సందీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద గ్రామమైన దొండపాడులో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలు కల్పించడంలో భాగంగా, సైబర్ నేరాలపై, గంజాయి, మూఢ నమ్మకాల వంటి వాటిపై పోలీస్ వారి కళా బృందం వారిచే ఆట, పాటలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్ధంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. వాహన దారులు కచ్చితంగా సరైన ధ్రువ పత్రాలు, కలిగి ఉండి, రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. సెల్ ఫోన్లకు, సోషల్ మీడియాకు యువత దూరంగా ఉండి జీవితంలో మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తల్లి తండ్రులు సైతం పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో గొడవలకు తావు ఇవ్వొద్దని, దాని వలన గ్రామంలో యువత భవిష్యత్ నాశనం అవుతుందని, గ్రామంలో చదువుకునే యువత లేక అభివృద్ధి కుంటు పడుతుందని తెలిపారు. గ్రామ పెద్దలు నాయకులు , గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుకోవాలని సూచించారు. మహిళలను గౌరవించాలని, మహిళా చట్టాలు అత్యంత కఠినంగా ఉన్నాయని తెలిపారు.. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళా జాతి బృందం ఎల్లయ్య, గోపయ్య , నాగార్జున, కృష్ణ, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నా!!

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

*గరిడేపల్లి,జూన్ 13, ప్రభాతవార్త*

:పండగ వాతావరణంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విద్యాధికారి పి.ఛత్రు నాయక్ తెలిపారు.శుక్రవారం గరిడేపల్లి మండలం సర్వారం ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీయుపిఎస్) లో విద్యార్థులు,పెద్దలు,తల్లిదండ్రులతో భాగస్వామ్యం బడి బాట కార్యక్రమం చేపట్టారు. మండలంలో సర్వారం ఎంపీయుపిఎస్ పాఠశాలగా కలెక్టర్ ద్వారా ఉత్తమ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఎంఈఓ చేతుల మీదుగా ఉచిత పాఠ్య పుస్తకాలు,ఏక రూప దుస్తువులు అందించటం జరిగింది.అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ సాముల వెంకట్ రెడ్డి తల్లిదండ్రులు కీ.శే సాముల



లచ్చిరెడ్డి,జానమ్మ భార్య కీ.శే కళావతి (మాజీ సర్పంచ్) జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ బ్యాగ్స్,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు.గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందించారు.తాళ్ళ మల్కాపురం,సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలలో, గరిడేపల్లి,కీతవారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏపిపిసి సిద్ధం,త్రివేణి, ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.సువర్ణ, సిఆర్పి అశోక్,వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మాధవరపు గోవిందు,బి.సైదులు,ఎస్. వెంకటేశ్వర్లు,ఎంపిటిసి బారెడ్డి శ్రీనివాస రెడ్డి,సోమిరెడ్డి రామిరెడ్డి,కర్నాటి సత్య నారాయణ రెడ్డి,సాముల కోటి రెడ్డి,మైల సీతయ్య,బుద్దె గోపయ్య,అంగన్వాడి టీచర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయికి దీటుగా ఇంటర్ విద్యా బోధన

*కారేపల్లి జూన్ 13 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్య బోధన కొనసాగించడమే కాకుండా ఇంజనీరింగ్ ఎన్ఐటి పీహెచ్డీ బీఎస్సీ నర్సింగ్ వంటి కోర్సులలో విద్యార్థులు తమ ప్రతిభను కనపరుస్తూ సీట్లు సాధించి ఉన్నత స్థానాలు పొందుతున్నారు 1982 వ సంవత్సరంలో ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు సాధించడం విశేషం గతంలో విద్యార్థులకు టాయిలెట్లు లేక పడుతున్న ఇబ్బందులను పోస్టు కార్డు ద్వారా హైకోర్టు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించడమే కాకుండా అన్ని ప్రభుత్వ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించడం కారేపల్లి విద్యార్థుల ఘనతగా చెప్పవచ్చు ఇంటర్ విద్యకు మంచి గుర్తింపు తేవడమే కాకుండా నేటికీ తరగని విలువలతో ఆదర్శంగా నిలుస్తున్న వైనం ఇది ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రముఖ వ్యక్తులు గా గుర్తింపు పొందడమే కాకుండా ఉన్నత ఉద్యోగులుగా దేశ విదేశాల్లో స్థిరపడ్డారు ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలకు ఆదరణ తగ్గుతున్న క్రమంలో ఈ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న విజయ కుమారి కార్య దక్షత అంకిత భావం విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా సిబ్బంది సహకారంతో చూపిన చొరవ ఫలితంగా నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆదర్శంగా



నిలవడం విశేషం .2025 సంవత్సరం ఇంటర్ ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ క్రమంలో 2025 ఇంటర్ ప్రథమ సంవత్సరంలో శుక్రవారం వరకు 123 మంది అడ్మిషన్స్ పొందారు.కాలేజీ ఫలితాలను చూసిన క్రమంలో కూసుమంచి రఘునాథపాలెం ఖమ్మం రూరల్ కామేపల్లి టేకులపల్లి ప్రాంతాల నుండి ఈ కాలేజీలో విద్యార్థులు అడ్మిషన్ పొందుతున్నారు దీనికి ప్రధానంగా అధ్యాపక సిబ్బంది ప్రిన్సిపాల్ శ్రమకు ఫలితం గానే చెప్పవచ్చు . మండలంలో ఈ సంవత్సరం పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులను ప్రిన్సిపల్ సిబ్బంది కలిసి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్లో ప్రవేశం పొందాలని అవగాహన కల్పిస్తూ వేసవి సెలవల్లో నిర్విరామంగా ప్రచారం నిర్వహించారు. వారి కృషి ఫలితమే నేడు ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకుజిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. కార్పొరేట్ స్థాయి బోధనకు దీటుగా కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ క్రమశిక్షణతో బోధించిన ఫలితంగానే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుంది . కళాశాలలో భవనాల మరమ్మత్తుల కోసం జిల్లా అధికారుల దృష్టికి ప్రిన్సిపల్ తీసుకెళ్లిన క్రమంలో ఇటీవలే 30 లక్షల రూపాయల నిధులతో మరమ్మత్తు పనులు చేపట్టారు. అయితే ప్రధానంగా ప్రభుత్వం కూడా విద్యార్థులకు మరిన్ని మౌలిక వసతులు అందించే క్రమంలో నిధులు మంజూరు చేస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.. కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి దానికి అనుగుణంగా శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



*మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త*

మండలంలోని మేళ్లచెరువు, వెంకటరామాపురం, యర్రగట్టుతుండా, వేపలమాదారం, వెల్లటూరు, రేవూరు, రామాపురం, యతిరాజపురం తండా, దుబ్బతండా, కప్పల కుంటతండా, కిందితండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా గ్రామాలలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం, బాలలసభ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేనేపల్లి నర్సింహారావు, ఆకుల కోటేశ్వరరావు, ఉల్లంగంటి రామకోటేశ్వరరావు, దేవరం శ్రీధర్, వచ్చ నాగేశ్వరరావు, శ్రీనివాసనాయక్, లకావత్ రమేష్, షేక్ షరీఫ్, బాణోతు మాన్సింగ్, గుగులోతు బాలయ్య, నాగెళ్ల నర్సింహారెడ్డి, బాడిశె పుల్లయ్య, బొర్ర వీరయ్య, గండు వీరస్వామి, సాలె సుధాకర్, కాసర్ల రమేష్, సాయిని రమేష్ పాటు ఉపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేరీమాత విగ్రహమును చర్చికి తరలించిన అధికారులు

*మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త*



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో శుక్రవారం గ్రామంలో గల నర్సరీ స్థలంలో గోవర్ధన్రెడ్డి అనే వ్యక్తి మేరీ మాత విగ్రహాన్ని నర్సరీలో పెట్టాడు. అట్టి మేరీమాత విగ్రహమును పరిశీలించి అధికారులు నర్సరీ నుంచి తొలగించి చర్చికి విగ్రహమును తరలించారు. అట్టి మేరీమాత్ర విగ్రహమును చర్చిలో ఉంచారు. ఈ కార్యక్రమంలో సిఐ రజితారెడ్డి, తహసిల్దార్ నూకల రాజేందర్రెడ్డి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎస్ఐ పరమేష్, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్కుమార్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి నిధులతో వ్యవసాయం అభివృద్ధి చెందాలి.

*. మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త*



మండలంలోని దేవలమాధారం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ నిధులతో జరుగుతున్న మార్కమ్మ రేగడి భూముల కందకాల పనులను ఎంపిడివో ఖాజా అజ్గ అలీ పరిశీలించారు. ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధి నిధులతో వ్యవసాయ భూములు అభివృద్ధి చెందాలని, పనులు నాణ్యవంతంగా చేయాల ని, నిరుపేద కూలీలు అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డితోపాటు గ్రామ పంచాయితీ సిబ్బం ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు



*మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామ దేవశివాచార్య, మారేపల్లి పవనకుమారాచార్యులుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.